ANN తెలుగు

Follow: @ANNTELUGU

04-09-2026

# మహా పత్రిక

శుక్రవారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 237 పేజీలు-08 వెల-రూ.1

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM





## అచ్చిరాని దేవాదాయ శాఖ
# రాజకీయ భవిష్యత్ క్లోజ్

- సెంటిమెంట్ రిపీట్
- గత ప్రభుత్వంలో దేవాదాయ శాఖ ని ర్వహించిన ఇంద్రకరణ్ రెడ్డి
- ఏపీలో దేవాదాయ నిర్వహించిన వెల్లంపల్లి
- ఇపుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కొండా సురేఖ

(మహా ప్రత్యేకం) దేవాదాయ శాఖ మంత్రిగా పనిచేసిన వారు ఎన్నికల్లో ఓడిపోతారని.. వారికి రాజకీయ భవిష్యత్తు ఉండదన్న ప్రచారం తెలంగాణ, ఏపీ రాజకీయాలను సెంటిమెంట్ వెంటాడతుంది. ముహూర్తాల నుంచి శాఖల వరకు అనేక అంశాల్లో సెంటిమెంట్ ముడి పడి ఉంది. ఉమ్మడి ఏపీ నుంచి.. రాష్ట్ర విభజన తరువాత రెండు రాష్ట్రాల్లోనూ ఇదే సెంటిమెంట్ రిపీట్ అవుతోంది. ఇదే జాబితాలో ఇప్పుడు కొండా సురేఖ విషయంలోనూ చోటు చేసుకుంది. ఉమ్మడి ఏపీ నుంచి ఇప్పటి వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో దేవాదాయ శాఖ మంత్రులుగా పని చేసిన ఒక సెంటిమెంట్ వెంటాడుతోంది. రాష్ట్రంలో దేవాదాయ శాఖ నిర్వహించిన మంత్రి ఆ తరువాత మళ్లీ గెలవరనే సెంటిమెంట్ బలంగా ఉంది. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఈ సెంటిమెంట్ దాదాపుగా ప్రతీ దేవాదాయ మిగతా 2వ పేజీలో

టాప్ న్యూస్

## రేవంత్ ఉన్నందుకే కాంగ్రెస్ కు సపోర్ట్



- రేవంత్ ఆయన స్టైల్ లోనే పాలించాలి
- ఓవైసీ హాట్ కామెంట్స్

04

## అన్నను ఒప్పించి మంత్రిపదవి ఇస్తే ఓకే



- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- కొండాపై వేటు హైకమాండ్ నిర్ణయం
- నేను సీఎంను ఎన్నడూ విమర్శించలేదు


02

## ఇవ్వాళ మేము, రేపు ఎవ్వరో



- అన్నిదరిద్రాలు ఏకమై దాడి
- కొండా మురళి హాట్ కామెంట్స్

02



## డీలిమిటేషన్ పిటిషన్లకు హైకోర్టులో చెక్

- స్థానిక సమరానికి లైన్‌క్లియర్.
- అక్టోబరు చివరికి ఎన్నికలు పూర్తి చేసే లక్ష్యంతో కసరత్తు.
- తొలుత మున్సిపల్ పోరు.. ఆ తర్వాత ఎంపీటీసీ–జెడ్పీటీసీ, పంచాయతీ ఎన్నికలు

02

# కొండా సురేఖ బర్తరఫ్

- ముందే చెప్పిన మహా
- ఒక్క బీసీ మంత్రి తొలగింపు.. ముగ్గురు బీసీ మహిళా నేతలకు కీలక పదవులు
- ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ గా గద్వాల విజయలక్ష్మి
- మహిళాకమిషన్ ఛైర్ పర్సన్ గా నేరెళ్ళ శారద
- కుడా ఛైర్మన్ గా గుండు సుధారాణి
- మున్నూరుకాపు, పద్మశాలి, గౌడ మహిళానేతలకు పదవులు
- కాంగ్రెస్ లోనే కొనసాగుతానని స్పష్టం చేసిన కొండా సురేఖ

**మహా, తెలంగాణ బ్యూరో :** తెలంగాణ రాజకీయాల్లో పెను దుమారం రేపిన కొండా సురేఖ ఎపిసోడ్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కొండా సురేఖ రాజీనామా చేస్తారా?.. బర్తరఫ్ చేస్తారా? అంటూ కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. సురేఖను బర్తరఫ్ చేసేందుకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ లభించగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేస్తూ సిఫారసు లేఖను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు పంపించారు. రాజీనామాకు కొండా సురేఖ అంగీకరించకపోవడంతో ఆమెను తొలగించాలని సీఎం సిఫార్సు చేశారు. దీంతో ఈ ఎపిసోడ్ కు ఎండ్ కార్డ్ పడింది. సీఎం సలహామేరకు మంత్రిమండలి నుండి కొండాసురేఖను తొలగిస్తూ గవర్నర్ ఉత్తర్వులు విడుదల చేశారు. మరోవైపు చిన్నారెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వం వేటు మిగతా 2వ పేజీలో

## సీఎం సూచన మేరకు మంత్రివర్గం నుండి తొలగిస్తూ గవర్నర్ ఉత్తర్వులు

### చిన్నారెడ్డికి షాక్.. ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ పదవి నుండి తొలగింపు



## గవర్నర్ తో సీఎం రేవంత్ భేటీ

### కేబినెట్ విస్తరణపై చర్చ

**మహా :** సీఎం రేవంత్ రెడ్డి లోక్ భవన్ లో గవర్నర్ తో భేటీ అయ్యారు. ఆయనతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ లు కూడా వెళ్లారు. గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో సీఎం, మంత్రులు భేటీ అయి.. రాష్ట్రంలో తాజాగా నెలకొన్న రాజకీయ మిగతా 2వ పేజీలో





## నాడు జగన్ కోసం రాజీనామా నేడు కుమార్తె కోసం బర్తరఫ్

- కొండంత కాంట్రవర్సీ
- తెలంగాణ ఉద్యమంలో జగన్‌కు అండగా నిలిచిన సురేఖ
- కుమార్తె కోసం మంత్రి పదవిని కోల్పోయిన సురేఖ

04



## సీఎం రేవంత్ పట్టుబట్టి బర్తరఫ్ చేయించారు

- మాజీ మంత్రి కొండా సురేఖ
- నన్ను తీసేసి ముగ్గురు బీసీమహిళలకు పదవులిచ్చారు

02






## బర్తరఫ్ ల ఓరు'ఘొల్లు

- నాడు తాటికొండ రాజయ్య..
- నేడు కొండా సురేఖ

04

## రోశయ్య.. కేసీఆర్.. రేవంత్

### ముగ్గురు సీఎంలతో పంచాయతీలే

- కాంట్రవర్సీ కొండా
- సోనియాకు ఇష్టం లేకున్నా మంత్రి పదవి ఇప్పించిన రేవంత్
- పార్టీకి రాజీనామా చేయకుండా.. సస్పెండ్ అయ్యే వ్యూహం?

04



ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మన్ పదవి నుండి

## చిన్నారెడ్డిని తొలగిస్తూ ఉత్తర్వులు

02



పంతం నెగ్గించుకున్న మెఘారెడ్డి



ఫీజు రీయింబర్స్‌మెంట్

## బకాయిల కోసం సచివాలయం ముట్టడి

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు అరెస్టు.
- రూ.15 వేల కోట్ల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్.

03



## సీఎం రేవంత్ రెడ్డి నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

- కాంగ్రెస్ అధిష్ఠానానికి రుణపడి ఉంటా
- రాష్ట్ర ప్లానింగ్ బోర్డు నూతన వైస్ చైర్ పర్సన్ గద్వాల్ విజయలక్ష్మి

03

# బెదిరిస్తే భయపడను

- పాతబస్తీ గల్లీల్లోకి వచ్చిన ఏకైక సీఎంను నేనే
- గత ప్రభుత్వం కొబ్బరికాయ కొట్టి చేతులు దులుపుకుంది
- అసదుద్దీన్ దేశభక్తి మోదీ, అమిత్ షాల కంటే ఏమాత్రం తక్కువ కాదు.
- సైదాబాద్ స్టీల్ బ్రిడ్జిని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.



**హైదరాబాద్, మహా.:** తననెవరూ బెదిరించవద్దని.. బెదిరిస్తే భయపడనని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పాతబస్తీలోని నల్గొండ ఎక్స్ రోడ్డు నుంచి ఒవైసీ జంక్షన్ వరకు నిర్మించిన భారీ స్టీల్ ఫ్లైఓవర్‌ను సీఎం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎంఐఎం అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం పాల్గొని మాట్లాడారు. ''బెదిరిస్తే భయపడను. స్నేహంతోనే నన్ను గెలవగలరు. నేను ఎవరికీ గులామ్‌ను కాదు.. దోస్తీకి మాత్రమే గులామ్‌ను. ఎన్నికలు వస్తుంటాయి.. పోతుంటాయి.. గెలుపోటములు సహజం'' అని రేవంత్ వ్యాఖ్యానించారు.

**పాతబస్తీకి ఫస్ట్ సీఎం**

పాతబస్తీ ప్రజలను గత పాలకులు కేవలం ఓటు బ్యాంకుగానే చూశారని, వారి సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పథంలో నడిపించేందుకు గల్లీల్లోకి నేరుగా వచ్చిన ఏకైక ముఖ్యమంత్రిని తానేనని తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి మిగతా 2వ పేజీలో



# సీఎం రేవంత్ పట్టుబట్టి బర్తరఫ్ చేయించారు

**హైదరాబాద్, మహా :** తన బర్తరఫ్‌పై మాట్లాడిన కొండా సురేఖ.. సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు చేశారు. "నన్ను మంత్రివర్గం నుంచి తీసివేయాలనే ఆలోచన కాంగ్రెస్ అధిష్టానానికి ఎంతమాత్రం లేదు. 'సురేఖను తీసేయకపోతే నేను వెళ్లిపోతాను' అని రేవంత్ రెడ్డి స్వయంగా అధిష్టానాన్ని బ్లాక్‌మెయిల్ చేశాడు. అందుకే నన్ను తప్పించాల్సి వచ్చింది" అని ఆరోపించారు. రేవంత్ రెడ్డి బ్రదర్స్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వేం నరేందర్ రెడ్డిలతో పాటు గతంలో టీడీపీ నుంచి వచ్చి కాంగ్రెస్‌లో చేరిన నాయకులందరూ ఒక వర్గంగా ఏర్పడి, కుట్రపూరితంగా తనను టార్గెట్ చేశారని విమర్శించారు. తనను కేబినెట్ నుంచి తప్పించే ముందు కనీసం సమాచారం కూడా ఇవ్వలేదని సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం లెటర్ హెడ్ గానీ, సీఎం సంతకం గానీ లేకుండా సీఎస్ ద్వారా గవర్నర్‌కు లేఖ పంపించారని మండిపడ్డారు. పార్టీలో ఎందరో నాయకులు ఎన్నో రకాలుగా మాట్లాడినా లేని చర్యలు.. కేవలం తనపైనే ఎందుకు తీసుకుంటున్నారని కొండా సురేఖ ప్రశ్నించారు. తాను కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. తనను తీసేసి, ముగ్గురే బీసీ మహిళలకు పదవులిచ్చారని, తన వల్ల ముగ్గురు బీసీ మహిళలకు పదవులివ్వడం సంతోషకరమన్నారు.

## గవర్నర్‌తో సీఎం రేవంత్ భేటీ కేబినెట్ విస్తరణపై చర్చ

( మొదటి పేజీ తరువాయి )

పరిస్థితులపై చర్చించారు. కొండా సురేఖ బర్తరఫ్, కేబినెట్ విస్తరణపై చర్చలు జరిపారు. కొండా సురేఖను కేబినెట్ నుంచి తొలగించడంతో.. మంత్రివర్గంలో మూడు సీట్లు ఖాళీగా ఉన్నాయి. వాటిని ఎపుడు భర్తీ చేయాలన్న దానిపైనే ప్రధాన చర్చ జరిగింది. కొండా సురేఖను బర్తరఫ్ చేయడానికి దారి తీసిన పరిస్థితుల్ని సీఎం గవర్నర్ కు వివరించిన అనంతరం.. ఆమె బర్తరఫ్ కు గవర్నర్ ఆమోదం తెలిపారు. సీఎం ఎదురుగానే బర్తరఫ్ పై గవర్నర్ సంతకం చేశారు. అనంతరం కొండా సురేఖను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేస్తున్నట్లు లోక్ భవన్ నుంచి అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, అనిల్ యాదవ్ లు సీఎం వెంట ఉన్నారు.

## చిన్నారెడ్డిని తొలగిస్తూ ఉత్తర్వులు

**మహబూబ్ నగర్, మహా :** రాష్ట్ర ప్రణాళిక సంఘం పదవి నుండి డాక్టర్ చిన్నారెడ్డిని తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఆదేశాలు జారీ చేసింది. పార్టీ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి రాష్ట్ర క్రమశిక్షణ సంఘంతో పాటు, అధిష్టానానికి కూడా ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు చిన్నారెడ్డి ఎమ్మెల్యే, పార్టీ అధిష్టానం పై చేసిన వ్యాఖ్యానాల ఆధారాలు ఉండడంతో ఆయనపై చర్యలు తీసుకున్నారు. 40 సంవత్సరాలకు పైగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న డాక్టర్ చిన్నారెడ్డి గత అసెంబ్లీ ఎన్నికలలో టికెట్టు దక్కకపోవడం, ఎన్నికల ఫలితాల అనంతరం ఆయనకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్ష పదవి లభించింది. దీనితో ఆయన నియోజకవర్గంలో పలు కార్యక్రమాలలో అధికారికంగా పాల్గొనడం.. ఎమ్మెల్యేతో కలిసి పోకపోవడం.. పలు సందర్భాలలో విమర్శలు చేసిన నేపథ్యంలో పార్టీ నిలయాలు తీసుకుంది.

# బెదిరిస్తే భయపడను

( మొదటి పేజీ తరువాయి )

ఉద్ఘాటించారు. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం చూపే దిశగా సుమారు రూ.620 కోట్ల భారీ వ్యయంతో, 3.24 కిలోమీటర్ల మేర నిర్మించిన ప్రతిష్టాత్మక 'సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి'ని ఆయన లాంఛనంగా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తడంతో పాటు పాతబస్తీ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.



**కొబ్బరికాయలకే పరిమితమైన గత పాలన**

పాతబస్తీ అభివృద్ధిపై గత పాలకులు కపట ప్రేమ చూపించారని ముఖ్యమంత్రి మండిపడ్డారు. సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి ప్రాజెక్టుకు గత ప్రభుత్వం ఆర్భాటంగా కొబ్బరికాయ కొట్టిందే తప్ప, నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా చేతులు దులుపుకుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న నిధులను విడుదల చేసి, రికార్డు సమయంలో పనులను పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. ఇన్నేళ్ల స్వతంత్ర భారతంలో లేదా ఉమ్మడి రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రీ పాతబస్తీ అంతర్గత వీధుల్లోకి వెళ్లి ప్రజల కష్టాలను తెలుసుకోలేదని, ఆ ధైర్యం చేసి గల్లీగల్లీ తిరిగిన ఘనత తమకే దక్కుతుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

**అసద్ భాయ్ ప్రతిపాదనలకు తక్షణ ఆమోదం**

తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీలతో సమావేశమై పాతబస్తీ సమగ్ర అభివృద్ధి రోడ్‌మ్యాప్‌పై సమగ్రంగా చర్చించానని సీఎం తెలిపారు. ఓల్డ్ సిటీ అభివృద్ధి కోసం అసదుద్దీన్ ఏ ప్రతిపాదన తెచ్చినా, ఏ నిధులు కోరినా ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే మంజూరు చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులను సభాముఖంగా ఆదేశించారు. పాతబస్తీ ప్రాంతాన్ని హైదరాబాద్‌లోని ఇతర అభివృద్ధి చెందిన ప్రాంతాలతో సమానంగా తీర్చిదిద్దడమే తమ ప్రజా ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు.

**దేశభక్తిలో ఎవరికీ తీసిపోరు**

ఎంఐఎం పార్టీపై, అసదుద్దీన్ ఒవైసీపై కొందరు స్వార్థ రాజకీయాల కోసం ఉద్దేశపూర్వకంగా తప్పుడు ముద్ర వేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసద్, ఎంఐఎం దేశానికి వ్యతిరేకమంటూ కొందరు విష ప్రచారం చేస్తున్నారని, కానీ దేశభక్తి విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల కంటే అసదుద్దీన్ ఏమాత్రం తక్కువ కాదని కుండబద్దలు కొట్టారు. రాజ్యాంగ పరిధిలో ప్రజా సమస్యలపై పోరాడే వారిని దేశద్రోహులుగా చిత్రీకరించే కుట్రలను తిప్పికొట్టాలన్నారు.

**ఆడబిడ్డలు డాక్టర్లు, ఇంజనీర్లు కావాలి**

పేదరికం నుంచి బయటపడటానికి ఏకైక ఆయుధం విద్య మాత్రమేనని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. చదువు కోసం ప్రభుత్వం ఎన్ని వందల కోట్లయినా ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉందని, బడ్జెట్ విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాతబస్తీలోని మైనార్టీ ఆడబిడ్డలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా ఉన్నత చదువులు అభ్యసించి లాయర్లు, ఇంజనీర్లు, డాక్టర్లుగా, ఉన్నత ప్రభుత్వ అధికారులుగా ఎదిగి సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. విద్యా రంగంలో మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు.

**మూసీ ప్రక్షాళనపై విపక్షాల ద్వంద్వ నీతి**

తెలంగాణ అభివృద్ధిని, రాజధాని నగర విస్తరణను అడ్డుకోవడమే లక్ష్యంగా ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఉత్తరాదిన గంగా రివర్ ఫ్రంట్, యమునా రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులకు మద్దతు తెలిపిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు.. హైదరాబాద్‌లో చారిత్రక మూసీ నదిని పునరుజ్జీవింపజేసేందుకు చేపట్టిన 'మూసీ రివర్ ఫ్రంట్' ప్రాజెక్టును ఎందుకు వ్యతిరేకిస్తున్నాయని ప్రశ్నించారు. ఈ ద్వంద్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని, విమర్శలకు భయపడి అభివృద్ధిని ఆపేది లేదని తేల్చిచెప్పారు.

**లక్ష ఇందిరమ్మ ఇళ్లతో పేదల గూడు కల సాకారం**

హైదరాబాద్ మహానగరంలో నివసిస్తున్న పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను నిజం చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని సీఎం ప్రకటించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అర్హులైన పేదల కోసం దాదాపు లక్ష 'ఇందిరమ్మ ఇళ్ల'ను పారదర్శకంగా నిర్మించి అందించబోతున్నామని వెల్లడించారు. రోడ్లు, ఫ్లైఓవర్లు, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థల ఆధునీకరణతో పాటు పేదరిక నిర్మూలనకు సమాంతరంగా నిధులు కేటాయిస్తూ నగరాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

# కొండా సురేఖ బర్తరఫ్

( మొదటి పేజీ తరువాయి )

వేసింది. ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ పదవి నుంచి చిన్నారెడ్డిని తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇక.. కొండా సురేఖ, చిన్నారెడ్డి విషయంలో ఏఐసీసీ తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ క్యాడర్ హర్షం వ్యక్తం చేస్తోంది. పార్టీని, ప్రభుత్వాన్ని బలహీనపరిచే వాళ్ల పట్ల కఠినంగానే ఉండాలని కాంగ్రెస్ కార్యకర్తలు చెబుతున్నారు. పార్టీపై గౌరవం లేనివాళ్లు పార్టీ నుంచి వెళ్లిపోవాలని కాంగ్రెస్ క్యాడర్ చెబుతోంది. మంత్రివర్గం నుండి కొండాసురేఖను, ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ పదవి నుండి చిన్నారెడ్డిని తొలగించబోతున్నారని మహా పత్రిక వారం ముందుగానే ఆ ఇద్దరూ ఔట్ అంటూ చెప్పిన విషయం విదితమే.

**ముగ్గురు బీసీ మహిళానేతలకు పదవులు**

బీసీ పద్మశాలి సామాజికవర్గానికి చెందిన కొండాసురేఖను మంత్రి పదవినుండి తొలగించగా, ఒకేసారి ముగ్గురు బీసీ మహిళానేతలకు పదవులు లభించాయి. మున్నూరు కాపు సామాజికవర్గానికి చెందిన గద్వాల విజయలక్ష్మికి కేబినెట్ హోదాతో ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ పదవి దక్కింది. ప్రస్తుతం ఆమె మహిళాకమిషన్ ఛైర్ పర్సన్ గా ఉండగా, ఈ పదవిని గతంలో నిర్వహించిన బీసీ గౌడ సామాజికవర్గానికి చెందిన నేరెళ్ళ శారదకు అనూహ్యంగా దక్కింది. వరంగల్ కు చెందిన ముఖ్య నాయకురాలు మాజీ ఎంపీ, మాజీ మేయర్ సౌమ్యురాలు గుండు సుధారాణికి కుడా ఛైర్మన్ పదవి దక్కింది. దీంతో ఒక్క మహిళ పదవి కత్తిరించడం ద్వారా బీసీల్లోని ముగ్గురు మహిళానేతలకు పదవులిచ్చి సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ చాణక్యం ప్రదర్శించారు.

## అన్నను ఒప్పించి ..మంత్రిపదవి ఇస్తే ఓకే

**హైదరాబాద్, మహా :** కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తప్పించిన నేపథ్యంలో తనను కేబినెట్‌లో తీసుకునే అంశంపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కొండా సురేఖ విషయంలో అధిష్టానం తీసుకున్న నిర్ణయంపై తాము ఏం మాట్లాడలేమని చెప్పారు. తనకు మంత్రి పదవిపై స్పందించిన రాజగోపాల్ రెడ్డి అధిష్టానం మంత్రి పదవి ఇస్తే తీసుకుంటానన్నారు. కేబినెట్‌లోకి తీసుకున్నా తీసుకోకపోయినా ప్రజల తరఫున మాట్లాడుతానన్నారు. తన సోదరుడికి మంత్రి పదవి ఇచ్చాం.. ఒకే ఇంట్లో ఇద్దరికి వద్దు అనే విషయంతోనే తన మంత్రి పదవి ఆలస్యం అవుతోందన్నారు. 'తన సోదరుడిని ఒప్పించి ఏదైనా నిర్ణయం తీసుకుంటే ఓకే. ఒక వేళ మంత్రి పదవి లేకపోయినా పర్వాలేదు' అన్నారు. మంత్రి పదవి కోసం నేనేం ఢిల్లీకి వెళ్లి కాళ్లు పట్టుకుని పైరవీలు చేయడం లేదు కదా? జూన్ 5వ తేదీన రాహుల్ గాంధీని కలిసి అన్ని విషయాలు వివరంగా చెప్పానని ఆయనకు మొత్తం అర్థం అయిందన్నారు. కొండా సురేఖకు ఒక న్యాయం కోమటిరెడ్డికి మరో న్యాయమా అని వస్తున్న వ్యాఖ్యలపై స్పందిస్తూ.. తానెప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తిట్టలేదన్నారు. గతంలో బీజేపీలో ఉండగా నన్ను విమర్శిస్తే అప్పుడు నేను విమర్శించానే తప్ప సీఎం అయ్యాక రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా ఏమీ అనలేదన్నారు. తానే 10 ఏళ్లు సీఎంగా ఉంటానన్న సందర్భంలో మాత్రం జాతీయ పార్టీలో ఇలాంటి ప్రకటలు సరికాదని చెప్పానన్నారు.

# డీలిమిటేషన్ పిటిషన్లకు హైకోర్టులో చెక్

- **స్థానిక సమరానికి లైన్‌క్లియర్.**
- **అక్టోబరు చివరికి ఎన్నికలు పూర్తి చేసే లక్ష్యంతో కసరత్తు.**
- **తొలుత మున్సిపల్ పోరు.. ఆ తర్వాత ఎంపీటీసీ–జెడ్పీటీసీ, పంచాయతీ ఎన్నికలు.**

**అమరావతి, మహా:** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో వార్డులు, డివిజన్ల పునర్విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. డీలిమిటేషన్ ప్రక్రియను సవాల్ చేసిన వ్యాజ్యాలను న్యాయస్థానం కొట్టివేయడంతో మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి కొనసాగుతున్న ఒక ప్రధాన న్యాయపరమైన అడ్డంకి తొలగినట్లయింది. దీంతో ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల సన్నాహాలను మరింత వేగవంతం చేసే పరిస్థితి ఏర్పడింది.

జనాభా ప్రాతిపదికన పట్టణ స్థానిక సంస్థల్లో వార్డులు, డివిజన్ల పునర్విభజన చేపట్టిన ప్రభుత్వం.. ఈ ప్రక్రియను సవాల్ చేస్తూ దాఖలైన వ్యాజ్యాలను ఎదుర్కొంది. ముఖ్యంగా విశాఖపట్నం, మచిలీపట్నం తదితర ప్రాంతాల్లో వార్డుల పునర్విభజనపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం చట్ట నిబంధనలకు అనుగుణంగానే డీలిమిటేషన్ చేపట్టినట్లు కోర్టుకు వివరించింది. తాజాగా హైకోర్టు పిటిషన్లను తిరస్కరించడంతో ఈ అంశంపై కొనసాగుతున్న న్యాయపరమైన ఉత్కంఠకు తెరపడినట్లయింది.

డీలిమిటేషన్‌లో భాగంగా పట్టణ స్థానిక సంస్థల్లోని వార్డులు, డివిజన్ల సంఖ్యను 3,916 నుంచి 4,843కు పెంచే చర్యలు చేపట్టినట్లు తాజా నివేదికలు వెల్లడిస్తున్నాయి. దీంతో రాబోయే పురపాలక ఎన్నికలు పునర్విభజన అనంతరం ఖరారైన వార్డులు, డివిజన్ల ప్రాతిపదికన జరిగే అవకాశం ఉంది.

**అక్టోబరు చివరి గడువుపై ప్రభుత్వం దృష్టి**

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను అక్టోబరు చివరి నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆగస్టు 19న అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టుకు నివేదించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాలను సిద్ధం చేసి తుది రూపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరిందని, ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు కూడా కోర్టుకు వివరించారు.అయితే ఇది ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యం మాత్రమేనని, ఎన్నికల అధికారిక షెడ్యూల్ కాదన్నది కీలకం. సెప్టెంబరు 3 నాటికి రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన తుది నోటిఫికేషన్, పోలింగ్ తేదీల ప్రకటన వెలువడినట్లు ఆధారం లేదు. అందువల్ల "అక్టోబరు చివరికి ఎన్నికలు పూర్తి చేయాలన్న ప్రభుత్వ లక్ష్యం"గా పేర్కొనడం సరైనదని తాజా పరిణామాలు సూచిస్తున్నాయి.



**నెల రోజుల్లో ఎన్నికల సంకేతాలు**

స్థానిక ఎన్నికలపై మంత్రి నారా లోకేశ్ కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. నరసరావుపేటలో పార్టీ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్, పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నెల రోజుల్లో జరిగే అవకాశం ఉందని పేర్కొంటూ కూటమి శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

మరోవైపు మంత్రులతో నిర్వహించిన సమావేశంలోనూ స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేసే ప్రసక్తి లేదని, అక్టోబరులోగా ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని లోకేశ్ పేర్కొన్నట్లు తాజా కథనాలు వెల్లడించాయి. తొలుత మున్సిపాలిటీలు, ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ, అనంతరం సర్పంచ్ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని ఆయన చెప్పినట్లు సమాచారం.

**తొలుత పురపోరు?**

ప్రస్తుత పరిణామాలను బట్టి చూస్తే ఎన్నికల ప్రక్రియలో తొలి దశగా పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆ తర్వాత మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల ఎన్నికలు, చివరగా గ్రామ పంచాయతీల్లో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహించే దిశగా కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

అయితే తుది ఎన్నికల క్రమం, దశలు, పోలింగ్ తేదీలు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక నోటిఫికేషన్ వెలువడిన తర్వాతే ఖరారవుతాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా ఈ క్రమాన్ని "అవకాశం" లేదా "ప్రభుత్వ కసరత్తు"గానే పేర్కొనడం న్యాయపరంగా, వార్తాపరంగా సురక్షితం.

**123 పట్టణ స్థానిక సంస్థలు**

ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ అధికారిక పోర్టల్ రాష్ట్రంలో మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థలు ఉన్నట్లు పేర్కొంటోంది. వీటిలో 17 నగరపాలక సంస్థలు, 18 నగర పంచాయతీలు ఉండగా, మిగిలినవి వివిధ గ్రేడ్‌లలోని పురపాలక సంఘాలుగా ఉన్నాయి. అధికారిక పోర్టల్‌లో మొత్తం సంఖ్యను 123గా నమోదు చేశారు.

అధికారిక గణాంకాల్లో కేటగిరీల వారీగా ప్రదర్శించే సంఖ్యల విషయంలో కొన్ని చోట్ల వ్యత్యాసాలు కనిపించే అవకాశం ఉన్నందున వార్తలో "రాష్ట్రంలో 123 పట్టణ స్థానిక సంస్థలు" అనే అధికారిక మొత్తం సంఖ్యను ఉపయోగించడం ఉత్తమం.

**గ్రామీణ స్థానిక సంస్థలపైనా సన్నాహాలు**

పురపాలక ఎన్నికలతో పాటు గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే గ్రామ పంచాయతీల ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై కీలక ప్రక్రియను పూర్తి చేసింది. సెప్టెంబరు 1న వెల్లడించిన వివరాల ప్రకారం 13,278 గ్రామ పంచాయతీల పరిధిలోని 1,33,128 వార్డులకు 1,36,326 పోలింగ్ కేంద్రాలను ఖరారు చేశారు. ఇది గ్రామీణ స్థానిక ఎన్నికల ఏర్పాట్లు గణనీయంగా ముందుకు సాగుతున్నాయనడానికి సంకేతంగా నిలుస్తోంది.

ఈ నేపథ్యంలో 13,278 గ్రామ పంచాయతీలు, 1,33,128 వార్డులు అనే సంఖ్యలు ప్రస్తుతం ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన తాజా సమాచారంగా ఉపయోగించవచ్చు.

**ఎంపీటీసీ–జెడ్పీటీసీపైనా దృష్టి**

మండల, జిల్లా పరిషత్ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు కూడా స్థానిక ఎన్నికల సమగ్ర ప్రక్రియలో భాగంగా కొనసాగుతున్నాయి. అయితే మొత్తం స్థానాల సంఖ్య, ప్రస్తుత ఎన్నికల్లో భర్తీ చేయనున్న స్థానాల సంఖ్య ఒకటే కాదన్న అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. ఖాళీలు, న్యాయపరమైన వివాదాలు, పరిపాలనా కారణాల వల్ల అన్ని స్థానాలకు ఒకేసారి ఎన్నికలు జరగకపోవచ్చు. అందువల్ల నిర్ధారిత ఎన్నికల స్థానాల సంఖ్యను అధికారిక నోటిఫికేషన్ వెలువడిన తర్వాతే తుది గణాంకంగా పేర్కొనడం సముచితం.

**రిజర్వేషన్లపై ఇంకా ఉత్కంఠ**

స్థానిక ఎన్నికల నిర్వహణలో రిజర్వేషన్ల అంశం మరో కీలకంగా మారింది. గ్రామీణ స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం రిజర్వేషన్ కల్పించే నిర్ణయాన్ని ప్రభుత్వం ప్రకటించింది. యితే ఈ రిజర్వేషన్లను సవాల్ చేస్తూ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు కలిపి 50 శాతం పరిమితిని మించే అవకాశం ఉందన్న అభ్యంతరాలు పిటిషన్‌లో వ్యక్తమయ్యాయి. రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వం సమగ్ర వివరణ ఇవ్వాలని హైకోర్టు కోరిన పరిణామాలు చోటుచేసుకున్నాయి. అందువల్ల డీలిమిటేషన్ అంశంలో హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి ఊరటనిచ్చినప్పటికీ, స్థానిక ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్లు, ఓటర్ల జాబితాలు వంటి ఇతర అంశాలపై న్యాయపరమైన పరిణామాలు పూర్తిగా ముగిశాయని చెప్పడం సరికాదు.

**ఓటర్ల జాబితాపైనా న్యాయపరమైన చర్చ**

స్థానిక ఎన్నికల సమయంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కొనసాగుతుండటంతో ఏ ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకోవాలన్న అంశం కూడా చర్చనీయాంశంగా ఉంది. సెప్టెంబరు 2న హైకోర్టు విచారణలో ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తికాకముందే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే ఓటర్ల హక్కులపై ప్రభావం పడే అవకాశం ఉందన్న అంశం ప్రస్తావనకు వచ్చింది.

వైఎస్సార్‌సీపీ తరఫున ఎస్ఐఆర్ పూర్తయ్యే వరకు ఎన్నికలను నిర్వహించవద్దన్న అభ్యర్థన కోర్టు ముందుకు వెళ్లగా, ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది అటువంటి డిమాండ్ అంగీకరిస్తే ఎన్నికలు ఐదు నుంచి ఆరు నెలలు ఆలస్యమయ్యే అవకాశం ఉందని వాదించారు. దీంతో ఓటర్ల జాబితా అంశం కూడా స్థానిక ఎన్నికల షెడ్యూల్‌పై ప్రభావం చూపగల అంశంగా మారింది.

**ఇక నోటిఫికేషన్‌పైనే అందరి చూపు**

డీలిమిటేషన్‌ను సవాల్ చేసిన పిటిషన్లను హైకోర్టు కొట్టివేయడంతో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి కీలక న్యాయపరమైన స్పష్టత లభించింది. మరోవైపు ప్రభుత్వం అక్టోబరు చివరి నాటికి స్థానిక ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. మంత్రి నారా లోకేశ్ కూడా ఎన్నికలు సమీపిస్తున్నాయని పార్టీ శ్రేణులకు స్పష్టమైన సంకేతాలు ఇవ్వడంతో రాజకీయ పార్టీల్లో స్థానిక సమరానికి సన్నాహాలు ఊపందుకుంటున్నాయి.

## రేవంత్ ఉన్నందుకే కాంగ్రెస్ కు సపోర్ట్

**రేవంత్ ఆయన స్టైల్ లోనే పాలించాలి**

**ఒవైసీ హాట్ కామెంట్స్**

**హైదరాబాద్, మహా :** ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఉన్నందుకే తాము కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. రేవంత్ రెడ్డి ఆయన స్టైల్‌లోనే పరిపాలన చేయాలని ఒవైసీ సూచించారు. ఇంకా ప్రజల్లోకి రావాలని ఆయన కోరారు. రేవంత్ పాలనలో హైదరాబాద్, తెలంగాణ అభివృద్ధి చెందాలని కోరారు

## ఇవ్వాళ మేము, రేపు ఎవ్వరో. అన్ని దరిద్రాలు ఏకమై దాడి

**కొండా మురళి హాట్ కామెంట్స్**

**మహా :** కొండా సురేఖ భర్త కొండా మురళి ఎక్స్ వేదికగా సంచలన పోస్టు పెట్టారు. "ఇదేం కొత్త కాదు.. ఉన్నది ఉన్నట్టు, కుండా బద్దలు కొట్టినట్టు మాట్లాడుతే ఎవ్వరు తట్టుకోరు..! ఇవ్వాళ మేము, రేపు ఎవ్వరో. పదవులు ఉన్నా లేకున్న మా గౌరవం మాకు ఉంటుంది. మేము ప్రతిదానికీ స్పందిచకపోవచ్చు కానీ ప్రతీ ఒక్కటి గమనిస్తూనే ఉంటాం" అని కొండా మురళి తన అధికారిక ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. అంతేకాక "అన్ని దరిద్రాలు ఏకమై మా మీదా చేస్తున్న చేసిన రాజకీయ దాడులకు దృఢంగా నిలబడతాం, మొండిగా ఎదురు వెళ్లగలం" అని తెలిపారు.

## అచ్చిరాని దేవాదాయ శాఖ రాజకీయ భవిష్యత్ క్లోజ్

( మొదటి పేజీ తరువాయి )

శాఖ మంత్రి విషయంలోనూ నిజమైంది. వైఎస్ సీఎంగా ఉన్న సమయంలో దేవాదాయ శాఖ మంత్రులుగా పని చేసిన ఎం. సత్యనారాయణ రావు, జె. రత్నాకర్ రావు, గాదె వెంకటరెడ్డి పని చేసారు. ఆ తరువాత వారు ఎన్నికలకు దూరం అయ్యారు. ఇక.. కిరణ్ కుమార్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ఆయన కేబినెట్ లో జుపల్లి కృష్ణారావు పని చేసారు. తెలంగాణ కోసం ఆయన రాజీనామా చేసారు. తరువాత సి. రామచంద్రయ్య దేవాదాయ శాఖ మంత్రిగా వ్యవహరించారు. ఆ తరువాత రాష్ట్ర విభజన తో ఆయన పార్టీ మారాల్సి వచ్చింది. మంత్రివర్గ విస్తరణలో భాగంగా తాడేపల్లిగూడెంకు చెందిన కొట్టు సత్యనారాయణ ఉప ముఖ్యమంత్రి హోదాలో కొట్టు సత్యనారాయణ పర్యవేక్షించారు. 2024 ఎన్నికల్లో జనసేన అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ చేతిలో ఓటమికి గురయ్యారు. తెలంగాణలో కేసీఆర్ హయాంలో దేవాదాయ పర్యవేక్షించిన ఇంద్రకరణ్ రెడ్డి ఓటమి పాలై కాంగ్రెస్ లో చేరి రాజకీయ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక, ఇప్పుడు రేవంత్ కేబినెట్ లో కొండా సురేఖ కేబినెట్ నుంచి బర్తరఫ్ అయ్యారు. దీంతో.. దేవాదాయ శాఖ రాజకీయంగా కలిసి రాదనే సెంటిమెంట్ మరోసారి ఇప్పుడు సురేఖ ఎపిసోడ్ తో చర్చగా మారింది.





# వెయ్యి రోజుల్లో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

**zమొయినాబాద్ మహా:** మొయినాబాద్ మండలంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవ బైక్ ర్యాలీ నిర్వహించారు మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొలిగిద్ద సత్యనారాయణ మరియు మున్సిపల్ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ మొయినాబాద్ నుండి హిమాయత్ నగర్ వరకు నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి గౌరి సతీష్ పాల్గొని మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ప్రజల మన్ననలను పొందుతున్నారు కాంగ్రెస్ పార్టీ పేదలకు దగ్గరవుతున్నారని ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీ బురద జల్లె ప్రయత్నం చేస్తుందన్నారు ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీకి ఆదరణ లేక పోవడంతో దిక్కుతోచని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ చేస్తున్న తపుదు ఆరోపణలను తిప్పికొడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారు, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి పేద ఇంటికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ , రేషన్ కార్డులు, 500 కే గ్యాస్ సిలిండర్, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ఎనిమిది లక్షల నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ప్రతి రైతుకు రెండు లక్షల లోపు రుణమాఫీ, రైతు భరోసా, ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన, సన్న వడ్లకి 500 బోనస్, రీజినల్ రింగ్ రోడ్, ప్రభుత్వ పాఠశాలలో బ్రేక్ ఫాస్ట్, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, 72 వేల ఉద్యోగాలు, మహిళలకు పావలా వడ్డీ, మహిళలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లు, మహిళ సంఘాలకు బస్సులు, ఇలాంటి ఇంకెన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుందని అన్నారు, పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఓర్వలేక ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతుండడంతో బిఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని హెచ్చరించారు, ఇకనైనా కెసిఆర్ ప్రతిపక్ష హోదాను సక్రమంగా నిర్వహించాలని, వారికి పత్రిక ముఖంగా సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాడి వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అనంత రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, మండల ఉపాధ్యక్షులు మర్రి రవీందర్ రెడ్డి, డైరెక్టర్లు బాలకృష్ణా రెడ్డి, రాఘవ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, గీత వనజాక్షి, మహమ్మద్ వాజిద్, నాయకులు రామకృష్ణ గౌడ్, అశోక్ యాదవ్, సంజీవరావు, వజీర్, మాజీ సర్పంచులు రాములు, సద్గుణ చారి, మాజీ ఎంపీటీసీలు గణేష్ గౌడ్, యాదయ్య, చేవెళ్ల నియోజకవర్గం లేబర్ సేల్ అధ్యక్షులు భాను శంకర్ గౌడ్ , ఉప సర్పంచ్ సంగం అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, రాజు గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షులు బొక్క వెంకట రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు జగన్ రెడ్డి, దయాకర్ రెడ్డి, వెంకటేష్, జయరాం రెడ్డి, అనిల్ ముదిరాజ్ గ, అజయ్, మాణిక్యం, శ్రీశైలం, బిక్షపతి, మున్సిపల్ నాయకులు రాజు, ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు సమీర్, అల్తాఫ్, దయానంద్ గౌడ్, చంద్రశేఖర్, సీనియర్ నాయకులు మహబూబ్ అలీ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం సచివాలయం ముట్టడి

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు అరెస్టు
- రూ.15 వేల కోట్ల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్



**హైదరాబాద్, మహా :** తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన సచివాలయ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. విద్యార్థుల నుంచి సేకరించిన సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని ప్రభుత్వానికి అందజేసేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సచివాలయం వైపు రామచందర్‌రావు పాదయాత్రగా వెళ్లారు. ప్రధాన ద్వారం వద్ద పోలీసులు వారిని అడ్డుకోవడంతో అక్కడే బైఠాయించి నిరసన చేపట్టారు. అనంతరం పోలీసులు రామచందర్‌రావుతో పాటు బీజేపీ శ్రేణులను అదుపులోకి తీసుకుని చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.రాష్ట్రంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సుమారు రూ.15 వేల కోట్ల మేర ఉన్నాయని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల నుంచి సంతకాలు సేకరించినట్లు పార్టీ తెలిపింది. ఎనిమిది లక్షల మందికి పైగా విద్యార్థుల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని ముఖ్యమంత్రికి స్వయంగా అందజేయాలని రామచందర్‌రావు నిర్ణయించినట్లు పేర్కొంది.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మూడు రోజుల క్రితమే లేఖ రాసి విద్యార్థుల సమస్యపై చర్చించేందుకు, సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేసేందుకు సమయం కేటాయించాలని కోరినప్పటికీ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి స్పందన రాలేదని బీజేపీ తెలిపింది. దీంతో విద్యార్థుల సమస్యను నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో సచివాలయానికి వెళ్లినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. సచివాలయం ప్రధాన ద్వారం వద్దకు చేరుకున్న బీజేపీ నేతలు, కార్యకర్తలను పోలీసులు అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. రామచందర్‌రావు అక్కడే బైఠాయించి విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులు ఆయనతో పాటు పార్టీ శ్రేణులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అరెస్టు అనంతరం రామచందర్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడం వల్ల లక్షలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. బకాయిల విడుదల కోసం తాను ఇప్పటికే నిరాహార దీక్ష చేపట్టానని, ముఖ్యమంత్రికి లేఖలు రాశానని, విద్యార్థుల సంతకాలతో వినతిపత్రాలు సిద్ధం చేసినా ప్రభుత్వం స్పందించలేదని అన్నారు."అరెస్టు చేసింది నన్ను కాదు.. ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్న విద్యార్థుల గొంతును" అని రామచందర్‌రావు వ్యాఖ్యానించారు. తనను నిర్బంధించినా విద్యార్థుల సమస్యను ఆపలేరని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పూర్తిగా విడుదలయ్యే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థుల సమస్యను పరిష్కరించాలని బీజేపీ డిమాండ్ చేసింది. విద్యార్థుల నుంచి సేకరించిన సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని ప్రభుత్వానికి అందజేయడంతో పాటు, బకాయిల విడుదల కోసం భవిష్యత్‌లోనూ ఆందోళనలు కొనసాగిస్తామని పార్టీ నాయకులు తెలిపారు. అయితే రూ.15 వేల కోట్ల బకాయిలు, ప్రభావిత విద్యార్థుల సంఖ్యకు సంబంధించిన గణాంకాలు బీజేపీ పేర్కొన్నవే; ప్రభుత్వం నుంచి తాజా అధికారిక లెక్కలు వెలువడితే వాటితో సమన్వయం చేయాల్సి ఉంటుంది.

## ప్రమాద బాధితులకు డాష్‌బోర్డు

**కేసు వివరాలు ఆన్‌లైన్‌లో తెలుసుకునే అవకాశం**

**కుషాయిగూడ, మహా:** రోడ్డు ప్రమాదాల్లో పరిహారం పొందాల్సిన బాధితులు, కార్మిక పరిహారం కేసుల్లోని బాధితులు, వారి కుటుంబ సభ్యులు తమ కేసుల వివరాలను సులభంగా తెలుసుకునేందుకు హైకోర్టు ప్రారంభించిన డాష్‌బోర్డు పోర్టల్‌ను వినియోగించుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జీ.ఎస్.ఎల్. ప్రియాంక సూచించారు. హైకోర్టు న్యాయమూర్తి శ్యామ్ కోషి బుధవారం ఈ పోర్టల్‌ను ప్రారంభించారని తెలిపారు. బాధితులు, వారి కుటుంబ సభ్యులు, న్యాయవాదులు కేసు వివరాలు, పరిహారానికి సంబంధించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నేరుగా పరిశీలించుకోవచ్చన్నారు. ఈ సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సీఎం రేవంత్ రెడ్డి నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

**హైదరాబాద్ , మహా :** తెలంగాణ ప్రణాళికా బోర్డు వైస్ చైర్‌పర్సన్‌గా, క్యాబినెట్ మంత్రి హోదాతో బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి, రాష్ట్ర నాయకత్వానికి రుణపడి ఉంటానని, సీఎం రేవంత్ రెడ్డి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని గద్వాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు. కాంగ్రెస్ అధిష్టానానికి,రాష్ట్ర నాయకత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, మంత్రి వర్గానికి గద్వాల్ విజయలక్ష్మి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకం సందర్భంగా గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఇంత కీలకమైన బాధ్యతను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీకి, పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకి, అగ్రనేత రాహుల్ గాంధీకి, ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కె.సి. వేణుగోపాల్ కి, ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. " నాకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, ప్రజల సంక్షేమం, తెలంగాణ అభివృద్ధికి మరింత అంకితభావంతో పనిచేస్తాను. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా, తెలంగాణ ప్రజల ఆశీస్సులతో మరింత బాధ్యతగా ముందుకు సాగుతాను" అని గద్వాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షురాలిగా తనకు లభించిన ఈ అవకాశం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఉపయోగించుకుంటానని ఆమె తెలిపారు. తెలంగాణ సమగ్ర, సుస్థిర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని గద్వాల్ విజయలక్ష్మి స్పష్టం చేశారు.

# లోక్ అదాలత్‌తో వివాదాలకు పరిష్కారం

**12న జాతీయ లోక్ అదాలత్.. సద్వినియోగం చేసుకోవాలి: ప్రియాంక**



**కుషాయిగూడ, మహా :** జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా సీనియర్ న్యాయమూర్తి జీ.ఎస్.ఎల్. ప్రియాంక కోరారు. సెప్టెంబరు 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌పై కుషాయిగూడలోని జిల్లా కోర్టుల సముదాయం హాలులో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సెప్టెంబరు 1 నుంచే లోక్ అదాలత్ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. కుటుంబ వివాదాలు, చెక్కు బౌన్స్, క్రిమినల్, విడాకులు, ఆర్థిక లావాదేవీలు, రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన కేసులతో పాటు పరిష్కరించుకునే అవకాశం ఉన్న ఇతర కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. ఇరుపక్షాల సమ్మతితో కేసులను త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. సమావేశంలో మల్కాజిగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. డ్రైవర్ మృతి

**ఆదిభట్ల సెప్టెంబర్ 3 మహా:** ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగి, డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన చోటుచేసుకుంది. మహేశ్వరం మండలం, రావిర్యాల సమీపంలోని ఓఆర్ఆర్ ఎగ్జిట్ 13 వద్ద, గురువారం తెల్లవారుజామున, శంషాబాద్ నుంచి బొంగులూరు వైపు ఉక్కు కడ్డీలతో వెళ్తున్న భారీ వాహనాన్ని, వెనుక నుంచి కూరగాయలతో వచ్చిన బొలెరో ఢీకొట్టడంతో, బొలెరో డ్రైవర్ శివ (22) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆసుపత్రి తరలించి, కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

# 22 ఏ నిషేధిత భూముల సమస్యను తక్షణమే పరిష్కరించాలి

- కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల వైఫల్యంపై బీఆర్ఎస్ నిరసన
- 22 ఏ భూముల విముక్తి కోసం పోరాటం కొనసాగిస్తాం
- ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి.



**కుషాయిగూడ, మహా :** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని, ముఖ్యంగా 22A నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం కాప్రాఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై 22A భూముల సమస్యపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏళ్ల తరబడి తమ భూములపై హక్కులు ఉన్నప్పటికీ 22A నిషేధిత జాబితా కారణంగా రిజిస్ట్రేషన్లు, లావాదేవీలు జరగక తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.a22A నిషేధిత భూముల సమస్యను రాజకీయ కోణంలో కాకుండా ప్రజల సమస్యగా చూడాలని, అర్హులైన భూ యజమానులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. ప్రజలు, రైతులు, భూ బాధితుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఎమ్మార్వో కార్యాలయం లో రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆరెస్ పార్టీ నాయకులు బైరి నవీన్ గౌడ్. ఇంద్రయ్య. ఎంకే బద్రుద్దీన్ . కృష్ణ గౌడ్ . మహేష్ . సారా అనిల్ .కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**NAME CORRECTION NOTICE**

**I, ANUPAMA, W/o. SHEKAR BABU**, residing at Plot No. 4, Sanjay Gandhi Nagar, PhaseI, Kushaiguda, Kapra Mandal, Medchal-Malkajgiri District, Telangana, hereby declare that my name has been wrongly mentioned in my Aadhaar as **"THUMU ANUPAMA".** My correct name is **"TUMU ANUPAMA"**. Henceforth, I shall be known as **"TUMU ANUPAMA"** for all purposes.

**TUMU ANUPAMA**

# కుడా చైర్ పర్సన్ గా గుండు సుధారాణి

- నియమించిన సీఎం రేవంత్ రెడ్డికి, సుధారాణి కృతజ్ఞతలు
- బీసీ మహిళలకు అత్యున్నత పదవులు కల్పించడం చారిత్రాత్మకం



**వరంగల్, బ్యూరో మహా :** కుడా చైర్ పర్సన్ గా గుండు సుధారాణి గురువారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా తనను కుడా చైర్ పర్సన్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గుండు సుధారాణి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీసీల పక్షపాతిగా, మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు బీసీ మహిళలకు అత్యంత కీలకమైన, ప్రధానమైన పదవులు కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని ఆమె పేర్కొన్నారు.బీసీ మహిళలకు ఇంతటి ప్రాధాన్యత కలిగిన పదవులు అందించడం కేవలం పదవుల కల్పన మాత్రమే కాదని, బీసీ వర్గాలపై ముఖ్యమంత్రికి ఉన్న నమ్మకానికి, మహిళల సామర్థ్యంపై ఆయనకున్న విశ్వాసానికి నిదర్శనమని అన్నారు.తనపై నమ్మకం ఉంచి చైర్‌పర్సన్‌గా బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా, బీసీల అభ్యున్నతికి మహిళా సాధికారతకు చిత్తశుద్ధితో పనిచేస్తానని గుండు సుధారాణి తెలిపారు.నా నియామకానికి సహకరించిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , కాంగ్రెస్ అధినాయకులు సోనియాగాంధీ, లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంకగాంధీ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇన్చార్జి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క , రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ కూడా చైర్మన్ హనుమకొండ జిల్లా డిసిసి అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, వరంగల్ జిల్లా డిసిసి అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నేతలు, నాయకులకు, కార్యకర్తలందరికీ ఈ సందర్భంగా గుండు సుధారాణి ధన్యవాదాలు తెలియజేశారు.

## పదవులపై నాకు సోకు లేదు

**కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి డాక్టర్ జి. చిన్నారెడ్డి.**

**హైదరాబాద్, మహా:** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాల నేపథ్యంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తొలగింపుపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి డాక్టర్ జి. చిన్నారెడ్డి స్పందించారు. తనకు పదవులపై ఎలాంటి మోజు లేదని స్పష్టం చేశారు. పదవి ఉన్నా.. లేకున్నా తన గౌరవం తనకు ఉంటుందని పేర్కొన్నారు. "నాకు పదవులపై సోకు లేదు. పదవి ఉన్నప్పుడే ప్రొటోకాల్‌ను వదులుకున్నా" అని వ్యాఖ్యానించారు. చిన్నారెడ్డి నియామకాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో మాజీ జీహెచ్ఎంసీ మేయర్, మాజీ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గద్వాల విజయలక్ష్మిని రాష్ట్ర ప్రణాళికా బోర్డు వైస్ చైర్‌పర్సన్‌గా నియమించింది. ఆమెకు కేబినెట్ హోదా కల్పించినట్లు ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు పలు నివేదికలు వెల్లడించాయి.

'టిల్ ఫర్దర్ ఆర్డర్'తోనే పదవి ఇచ్చారు

తనకు ప్రణాళికా సంఘం పదవి శాశ్వతంగా కాదన్న భావనను చిన్నారెడ్డి తన వ్యాఖ్యల ద్వారా స్పష్టం చేశారు. "నాకు ప్లానింగ్ కమిషన్ పదవి టిల్ ఫర్దర్ ఆర్డర్ అని ఇచ్చారు" అని తెలిపారు.

## శివకాశిని వణికించిన వరుస పేలుళ్లు.

**చెన్నై, మహా:** తమిళనాడులోని విరుదునగర్ జిల్లాలో బాణసంచా కర్మాగారాల్లో వరుస పేలుళ్లు కలకలం రేపాయి. శివకాశి, శ్రీవిల్లిపుత్తూరు పరిసర ప్రాంతాల్లో గురువారం వేర్వేరు బాణసంచా తయారీ యూనిట్లలో జరిగిన రెండు ప్రమాదాల్లో ఇద్దరు కార్మికులు మృతి చెందగా.. కనీసం ఆరుగురు గాయపడ్డారు. కొద్ది గంటల వ్యవధిలోనే రెండు ఘటనలు చోటుచేసుకోవడంతో బాణసంచా పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల అమలుపై మరోసారి ప్రశ్నలు తలెత్తాయి. శ్రీవిల్లిపుత్తూరు సమీపంలోని కూనంపట్టి ప్రాంతంలో ఉన్న ఓ బాణసంచా తయారీ కేంద్రంలో గురువారం ఉదయం పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి కర్మాగారంలోని రెండు గదులు దెబ్బతిన్నట్లు సమాచారం. ఈ ఘటనలో శక్తివేల్ అనే కార్మికుడు మృతి చెందగా.. కలిరాజ్ అనే మరో కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు.

సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తీసుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన కార్మికుడిని ఆసుపత్రికి తరలించారు. బాణసంచా తయారీలో ఉపయోగించే రసాయనాల నిర్వహణలో చోటుచేసుకున్న ప్రమాదమే పేలుడుకు కారణమై ఉండొచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నప్పటికీ.. అసలు కారణం అధికారుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

మొదటి ఘటన జరిగిన కొద్దిసేపటికే శివకాశి సమీపంలోని మీనంపట్టి ప్రాంతంలో మరో బాణసంచా యూనిట్‌లో భారీ పేలుడు సంభవించింది. సుందరరాజపురం పరిసరాల్లోని వడివేల్ ఫైర్‌వర్క్స్ యూనిట్‌లో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. పేలుడు అనంతరం మంటలు వ్యాపించడంతో కార్మికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

ఈ ఘటనలో ఒక కార్మికుడు మృతి చెందగా.. ఐదుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకున్నారు. యూనిట్‌కు అవసరమైన అనుమతులు, భద్రతా నిబంధనల అమలు తదితర అంశాలపై అధికారులు పరిశీలన చేపట్టారు.

ఒకేరోజు రెండు వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన ఈ ప్రమాదాల్లో మొత్తం ఇద్దరు కార్మికులు మృతి చెందగా.. కనీసం ఆరుగురు గాయపడినట్లు అందుబాటులో ఉన్న సమాచారం వెల్లడిస్తోంది.

# కేసీఆర్ రాజీనామా చేయాలి

**ఏఎస్‌రావునగర్, కాప్రాలో కాంగ్రెస్ బైక్ ర్యాలీ**




**కుషాయిగూడ, మహా :** శాసనసభకు హాజరుకాకుండా ఫాంహౌస్‌కే పరిమితమైన ప్రతిపక్ష నేత కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు గురువారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏఎస్‌రావునగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు కొత్త అంజిరెడ్డి పర్యవేక్షణలో, ఏఎస్‌రావునగర్, కాప్రా డివిజన్ల అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, తన్నీరు శ్రీహరి ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. సైనిక్‌పురి జ్యోతిరావు పూలే కూడలి నుంచి ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది.ఈ సందర్భంగా కేశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ.. వెయ్యి రోజులు గడుస్తున్నా శాసనసభకు రాకుండా ప్రతిపక్ష నేత హోదాలో ప్రభుత్వ వేతనాలు పొందడం సిగ్గుచేటన్నారు. ప్రజా సమస్యలను ప్రస్తావించేందుకు శాసనసభకు రావాలని, లేనిపక్షంలో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కొత్త అంజిరెడ్డి మాట్లాడుతూ.. అధికారం ఉన్నప్పుడే ప్రజల మధ్య ఉండి, అధికారం కోల్పోయిన తర్వాత ఫాంహౌస్‌కు పరిమితమైన కేసీఆర్ తక్షణమే రాజీనామా చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి పాకాల రాజు, జిల్లా కార్యదర్శి అల్లూరయ్య మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేత హోదాలో ఉంటూ శాసనసభకు రాని కేసీఆర్ ఆ పదవికి అనర్హుడని విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు 'కేసీఆర్ రాజీనామా చేయాలి', 'కేసీఆర్ డౌన్ డౌన్' అంటూ నినాదాలు చేస్తూ ఫ్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ, మైనారిటీ విభాగాల నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాప్రా చెరువు మినహా మిగతా అన్ని చెరువుల్లో నిమజ్జనాలుంటాయన్న హైడ్రా

**నేషనల్ వెట్‌ల్యాండ్స్ జాబితాలో కాప్రా చెరువుందన్న హైడ్రా**

**కుషాయిగూడ, మహా :** ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగే నిమజ్జనోత్సవాలకు హైడ్రా సర్వం సన్నద్ధమౌతోంది. పండగ వాతావరణంలో జరిగే ఈ వేడుకలు సజావుగా సాగేలా సంబంధిత శాఖలన్నిటితో సమన్వయంగా హైడ్రా పని చేయనుంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని కాప్రా చెరువు మినహా నగరంలోని మిగతా అన్ని చెరువుల్లో గణేష్ నిమజ్జనాలకు ఎలాంటి అభ్యంతరాలు లేవని గురువారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. హైడ్రా అభివృద్ధి చేస్తున్న మిగతా చెరువులలో కూడా ఎలాంటి అభ్యంతరాలు లేవని హైడ్రా పేర్కొంది. హైడ్రా అభివృద్ధి చేస్తున్న చెరువుల్లో నిమజ్జనాలను అనుమతించడంలేదని వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని స్పష్టం చేసింది. కాప్రా చెరువు నేషనల్ వెట్ ల్యాండ్స్ జాబితాలో ఉన్నందున.. పర్యావరణ పరిరక్షణ చర్యల్లో భాగంగా ఆంక్షలున్నట్టు తెలిపింది. అయితే ఇక్కడ బేబీ పాండ్‌లో 5 అడుగుల విగ్రహాల వరకూ నిమజ్జనం చేసుకునేందుకు వెసులుబాటు కల్పిస్తున్నట్టు ప్రకటించింది. జీవవైవిధ్యానికి (బయోడైవర్సిటీ) ప్రతీకగా చరిత్రకెక్కిన కాప్రా చెరువు.. సాధారణ నీటి వనరు మాత్రమే కాదు.. నగర పర్యావరణ సమతుల్యతకు కీలకమైన వెట్ ల్యాండ్ అని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసింది. ఆస్ట్రేలియా, యూరప్‌తో పాటు ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే 470కు పైగా వలస పక్షులకు ఆవాసంగా ఈ చెరువుంది. వెట్ ల్యాండ్స్ పరిరక్షణ, నిర్వహణ రూల్స్ 2017 ప్రకారం చెరువు హద్దులు నిర్ధారించడం, ఆక్రమణలు జరగకుండా చూడడం, కాలుష్యం నుంచి కాపాడడం వంటి బాధ్యతలున్నాయి. ఇందుకు అందరూ సహకరించాలి. ఈ క్రమంలోనే 113 ఎకరాల కాప్రా చెరువును హైడ్రా అభివృద్ధి చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో కాప్రా చెరువులో గణేష్ నిమజ్జనం సరికాదని.. అందరూ ఈ విషయంలో సహకరించాలని విజ్ఞప్తి చేసింది. పెద్ద విగ్రహాల నిమజ్జనానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఉత్సవ కమిటీ ప్రతినిధులకు సూచించింది.

ANN తెలుగు
మహా పత్రిక
శుక్రవారం, హైదరాబాద్
04-09-2026

మహా ప్రత్యేకం



# నాడు జగన్ కోసం రాజీనామా నేడు కుమార్తె కోసం బర్తరఫ్



(మహా ప్రత్యేకం)

వివాదాలకు కేరాఫ్ అడ్రస్ కొండా సురేఖ. కాంట్రవర్సీ అమె చుట్టూ వైఫై లా ఉంటుంది . సీనియర్ రాజకీయ నాయకురాలే అయినా.. వివాదాల కారణంగా పదవులు కోల్పోయారు. పలు పార్టీలు మారారు. రెండు సార్లు మంత్రిగా ఉంటూనే మధ్య లోనే వదులు కోవాల్సి వచ్చింది. కాంగ్రెస్, వైసీపీ, బీఆర్ఎస్ నుంచి తిరిగి కాంగ్రెస్ లోకి వచ్చారు. నాడు రోశయ్య నుంచి నేడు రేవంత్ వరకు అందరితోనూ వివాదాలు కొనసాగించారు. జగన్, కేటీఆర్ కోసం పని చేసి వారితోనూ వైరం పెంచుకున్నారు. ఫలితంగా రాజకీయంగా ప్రతీ సందర్భం లోనూ నష్టపోతున్నారు. కొండా సురేఖ మంత్రి పదవి నుంచి బర్తరఫ్ అయ్యారు. కాంగ్రెస్ లో వైఎస్ హయాంలో తొలి సారి మంత్రి అయ్యారు. 2009 ఎన్నికల్లో గెలిచిన సురేఖకు వైఎస్ మంత్రి పదవి ఇచ్చారు. వైఎస్ మరణం తరువాత జగన్ కు మద్దతుగా నిలిచారు. రోశయ్య సీఎంగా ఉండగా తాను మంత్రిగా పని చేయలేనంటూ.. జగన్ ను సీఎం చేయాలనే డిమాండ్ తో 2009 అక్టోబర్ 29న అప్పటి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి కొండా సురేఖ తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. తరువాత జగన్ తో కలిసి ఆయన పార్టీ కోసం పని చేసారు. 2012లో పరకాల నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆమె, టీఆర్ఎస్ అభ్యర్థి మొలుగూరి బిక్షపతి చేతిలో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు.

**నాడు ఉద్యమానికి ఎదురునిలిచి**

జగన్ మహబూబాబాద్ వచ్చిన సమయంలో తెలంగాణ వాదులు అడ్డుకున్నారు. ఆ సమయంలో రైల్వే స్టేషన్ లో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడి, రాళ్ల వర్షం కురుస్తున్నా కొండా



సురేఖ వెనకడుగు వేయకుండా జగన్ కోసం అక్కడ నిలబడ్డారు. ఆందోళనకారులపైకి ఆమె గన్‌మెన్లు కాల్పులు జరపడం, సురేఖ స్వయంగా రాళ్లు రువ్వడం అప్పట్లో తీవ్ర సంచలనం సృష్టించింది. ఇక, రాష్ట్ర విభజన తరువాత జగన్ పైన విమర్శలు చేసి టీఆర్ఎస్ లో చేరారు. తిరిగి 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. తిరిగి మంత్రి పదవి దక్కించుకున్నారు. కాగా.. మంత్రిగా ఉంటూ కేటీఆర్ వ్యక్తిగత జీవితంపై, సమంత విడాకులపై కొన్ని వివాదాస్పద మరియు అసభ్యకర ఆరోపణలు చేశారు. నటుడు నాగార్జున కుటుంబం కూడా పరువునష్టం దావా వేసింది. ఇక.. ఇప్పుడు కుమార్తె సీఎం రేవంత్ ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను ఖండించలేని పరిస్థితుల్లో కుమార్తెకు మద్దతుగా నిలుస్తూ.. రేవంత్ పైన చేసిన సంచలన ఆరోపణలతో ఏకంగా మంత్రివర్గం నుంచి బర్తరఫ్ అయ్యారు. అప్పటికీ ఇప్పటికీ రాజకీయాలు ఎంతో మారడం, జిల్లాలో ఇతర ఎమ్మెల్యేలు ఒక్కరు కూడా మద్దతునిచ్చే ప్రసక్తేలేకపోవడం శాపంగా మారింది.

## బర్తరఫ్ ల ఓరు'ఘొల్లు

## నాడు తాటికొండ రాజయ్య..

## నేడు కొండా సురేఖ



(మహా ప్రత్యేకం)

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేబినెట్ నుంచి మంత్రులను తొలగించిన ఘటనలు రాష్ట్రంలో సంచలనంగా మారుతున్నాయి. నాడు కేసీఆర్ కు ఎదురైన సవాళ్ళే నేడు రేవంత్ కు ఎదురు కాగా, సంచలన ప్రతిస్పందనతో వాటిని ఎదుర్కొంటున్నారు. ఇప్పటివరకు అత్యంత అవమానకర రీతిలో జరిగిన బర్తరఫ్‌ల్లో తాటికొండ రాజయ్య, కొండా సురేఖ ఇద్దరి పేర్లు ప్రముఖంగా నిలుస్తున్నాయి. ఇద్దరూ ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలే కావటంతో ఓరుగల్లులో చర్చ జరుగుతుంది. వరంగల్ జిల్లా నేతలపైనే ఎందుకు లాంటి బర్తరఫ్ లు అని చర్చ జరుగుతోంది. 2014లో తెలంగాణ అవతరణతో కేసీఆర్ ప్రభుత్వం లో తొలి డిప్యూటీ సీఎంగా, వైద్యారోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తాటికొండ రాజయ్యను 2015 జనవరి 25న అకస్మాత్తుగా బర్తరఫ్ చేశారు. స్వైన్ ఫ్లూ నిర్వహణలో లోపాలు, ఆరోగ్య శాఖలో అవినీతి ఆరోపణలు కారణంగా చూపించినా, ఆ తొలగింపు విధానం అత్యంత అవమానకరంగా జరిగిందని చర్చ సాగింది. వరంగల్ ప్రాంతం నుంచి ఇచ్చిన డిప్యూటీ సీఎంను ఒక్కసారిగా పక్కన పెట్టడం రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద సంచలనమైంది. ఇప్పుడు అదే వరంగల్ కు చెందిన నేత కొండా సురేఖపై ఇదే తరహా చర్య జరిగింది. దేవాదాయ, అటవీ శాఖ మంత్రిగా ఉన్న ఆమెను బర్తరఫ్ చేశారు. కూతురు కొండా సుస్మిత వ్యాఖ్యలు, పార్టీలో అంతర్గత వివాదాలు కారణంగా చూపించడం ఆమె ఆ వ్యాఖ్యలను ఖండించకపోగా, కొనసాగింపు కామెంట్స్ చేయడంతో హైకమాండ్ సీరియస్ అయింది.

తెలంగాణ ఏర్పాటు తర్వాత జరిగిన మంత్రి బర్తరఫ్‌ల్లో తాటికొండ రాజయ్య తర్వాత కొండా సురేఖది రెండో అత్యంత అవమానకర కేసుగా రాజకీయ వర్గాలు చూస్తున్నాయి. ఇద్దరూ వరంగల్ ప్రాంతీయ నాయకులు కావడం, ఇద్దరి తొలగింపు కూడా అకస్మాత్తుగా, వివాదాస్పదంగా జరగడం గమనార్హం. ఒకరు డిప్యూటీ సీఎం స్థాయి నుంచి, మరొకరు మంత్రి స్థాయి నుంచి ఇలా తప్పుకోవాల్సి రావడం వరంగల్ రాజకీయాలపైన రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు కారణంగా మారింది. 2014 తొలిటర్మ్ లో రాజయ్యను పదవి నుండి తొలగించినా. తర్వాత టర్మ్ లో కూడా కేసీఆర్ ప్రభుత్వమే అధికారంలోకి వచ్చింది. కొండాసురేఖ పై వేటును కాంగ్రెస్ కార్యకర్తలు సమర్థిస్తుండగా, కేసీఆర్ లాగే రేవంత్ రెడ్డి కూడా రెండు టర్మ్ లు పాలిస్తారని చెప్పుకుంటున్నారు.






## రోశయ్య.. కేసీఆర్.. రేవంత్

**ముగ్గురు సీఎంలతో పంచాయతీలే**
**కాంట్రవర్సీ కొండా**
**సోనియాకు ఇష్టం లేకున్నా మంత్రి పదవి ఇప్పించిన రేవంత్**
**పార్టీకి రాజీనామా చేయకుండా.. సస్పెండ్ అయ్యే వ్యూహం?**

హైదరాబాద్, మహా : సీఎం ఎవరైనా పంచాయతీ కామన్ అన్నట్లుగా కొండా దంపతుల తీరు ఉందని రాజకీయవర్గాలు విమర్శలు చేస్తున్నాయి. సామాజిక వర్గాల కూర్పు కారణంగా సరైన నిర్ణయాలు తీసుకుంటే తెలంగాణలోనే అతిపెద్ద పదవిలో ఉండే సామర్థ్యం ఉన్న కొండా సురేఖ ప్రతి సారీ తప్పుడు నిర్ణయాలు, అనవసర వివాదాలతో పొలిటికల్ కెరీర్ ను డేంజర్ లో పడేసుకుంటున్నారన్న చర్చ జరుగుతోంది. కొండా మురళి ఎమ్మెల్సీ పదవి కోసం గేమ్ స్టార్ట్ చేస్తే.. రేవంత్ రాజకీయ దూకుడు ముందు ఆ ఎత్తులు ఫలించక కొండా సురేఖ ఉన్న మంత్రి పదవి పోగొట్టుకున్నదన్న అభిప్రాయం వరంగల్ నేతల్లో జరుగుతోంది. నాడు రోశయ్యహయాంలో.. కాంట్రవర్సీకి కేరాఫ్ గా నిలిచి ముఖ్యమంత్రిపై తీవ్ర ఆరోపణలు చేసిన సురేఖ ఆ తర్వాత మంత్రి పదవికి రాజీనామా చేసి, వైసీపీలో చేరి ఎమ్మెల్యే పదవిని కూడా పోగొట్టుకున్నారు. ఆ తర్వాత టీఆర్ఎస్ లో చేరగా, కేసీఆర్ వరంగల్ తూర్పు టికెట్ ఇవ్వడంతో కొండా మురళిని ఎమ్మెల్సీగా కూడా ఎంపిక చేశారు. అయినా ఫస్ట్ లిస్ట్ లో టికెట్ ఇవ్వకపోవడంతో కేసీఆర్ పై కొండా సురేఖ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ వేదికగా తీవ్ర విమర్శలు చేశారు. ఆ ఎన్నికల్లో ఓడిపోయిన కొండా సురేఖ 2023 ఎన్నికల్లో రేవంత్ నాయకత్వంలో మళ్ళీ వరంగల్ తూర్పు తెచ్చుకుని గెలిచారు. తొలి విడతలోనే కొండా సురేఖ మంత్రిగా ఎంపికయ్యారు.

**సోనియాకు ఇష్టం లేకున్నా పట్టుబట్టి మంత్రిపదవి ఇప్పించిన రేవంత్**

రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జగన్ కు అనుకూలంగా ఉండి అప్పటి ప్రభుత్వాన్ని బలహీనపరిచేందుకు కొండా సురేఖ ప్రయత్నించిన విషయాన్ని మనసులో పెట్టుకున్న ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీ తెలంగాణ మంత్రివర్గ ఏర్పాటుసమయంలో దీనిని గుర్తుచేశారు. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొండా సురేఖ కేబినెట్ లో ఉండాలని పట్టుబట్టి.. సోనియాను ఒప్పించారు. ఈ ఐదేళ్ళు కూడా కేబినెట్ లో ఎవరినీ మార్చాలన్న ఉద్దేశ్యం సీఎంకు లేదు. అయితే వరంగల్ జిల్లాలోని ఇతర నియోజకవర్గాల్లో కుటుంబసభ్యులు జోక్యం చేసుకోవడంతో ఎమ్మెల్యేలంతా వ్యతిరేకంగా జట్టుకట్టారు. గతంలో అనేకమార్లు నోటీసులు, వివరణలు, చర్చలు జరిగినా.. మళ్ళీ అదే పాట పాడారు. ఈసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినే టార్గెట్ చేయడంతో ఆయన కఠినంగా వ్యవహరించారు. మంత్రి పదవి పోయిన తర్వాత కూడా కొండా సురేఖ మళ్ళీ సీఎంపై, మంత్రులపై విమర్శలు చేస్తుండడంతో ఆమె రాజీనామా చేయకుండా సస్పెన్షన్ ను కోరుకుంటున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఇంకా పాత రాజకీయ వ్యూహాలనే కొండా దంపతులు నమ్ముకున్నట్లు





# సర్వే పనులను సకాలంలో పూర్తి చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** భూములకు సంబంధించిన సర్వే పనులను సకాలంలో పూర్తి చేయాలని తెలంగాణ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ రెవెన్యూ శాఖ ప్రధాన కార్యదర్శి డిఎస్.లోకేశ్ కుమార్ సంబంధిత అధికారులకు సూచించారు. ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఉన్నతస్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో పాల్గొనేందుకు తెలంగాణ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్, రెవెన్యూ శాఖ ప్రధాన కార్యదర్శిగా డిఎస్.లోకేశ్ కుమార్, రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి(రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపులు) రాజీవ్ గాంధీ హనుమంతు భద్రాద్రి ఐడిఓసికి గురువారం రావడం జరిగింది. వీరిని భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ సాదరంగా ఆహ్వానించి మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు. అనంతరం ఖమ్మం భద్రాద్రి జిల్లాలో జరుగుతున్న భూసర్వే, సాదా బైనమా రెవిన్యూ సదస్సులు తదితర అంశాలపై అధికారులతో ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో రివ్యూ సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ రీ సర్వేను సకాలంలో పూర్తిచేయాలని అధికారులకు సలహాలు సూచనలు అందించారు. ఈ సమావేశంలో ఖమ్మం కలెక్టర్ దివాకర్, భద్రాద్రి జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వేణుగోపాల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్,కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ కుమార్,ఉమ్మడి జిల్లాల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.





# నాణ్యమైన విద్య వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

**బాలుర వసతి గృహ ప్రారంభంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా వెల్లడి**

**ఆదిలాబాదు మహా :** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం బజార్హత్నూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహాన్ని స్థానిక శాసన సభ్యులు అనిల్ జాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బజార్హత్నూర్‌లో ఎస్సీ, బీసీ హాస్టళ్ల నూతన భవనాల నిర్మాణానికి త్వరలోనే పరిపాలనాపరమైన అనుమతులు రానున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించే లక్ష్యంతో త్వరలోనే బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభిస్తామని, కొల్హారిలో హరేరామ్, హరేకృష్ణ సంస్థ అందజేసిన గోడౌన్‌ను ఇందుకు సద్వినియోగం చేసుకుంటున్నట్లు వెల్లడించారు. అలాగే ఆరోగ్య పాఠశాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చక్కటి వ్యక్తిగత వికాసం, మంచి అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించేలా ఇప్పటి నుంచే లక్ష్యంతో కష్టపడి చదవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకుంటే తల్లిదండ్రుల పేరుతో పాటు ఉపాధ్యాయులు, పాఠశాల పేరును కూడా నిలబెట్టవచ్చన్నారు. తాను సైతం ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని నేడు ఎమ్మెల్యే స్థాయికి వచ్చానని గుర్తుచేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సర్టిఫైడ్ ఉపాధ్యాయులు, అత్యుత్తమ బోధన అందుతుందని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులు ప్రభుత్వ బడుల్లోనే చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ చొరవతో జిల్లాకు మంచి గుర్తింపు వస్తుందని వెల్లడించారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సయ్య మాట్లాడుతూ, ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు. పాఠశాలల అభివృద్ధికి అందరూ సహకరించాలని అన్నారు. తల్లితండ్రులు విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. బజార్హత్నూర్ మండలంలో పెండింగ్లో అభివృద్ధి పనులను పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు గ్రంథాలయాల్లో పుస్తక పఠనం అలవాటుగా మార్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సునీతకుమారి, ఏంఆర్ఓ శ్యాంసుందర్, ఎంపిడిఓ మహేందర్, సర్పంచ్ సాయన్న, ఏంఈఓ రాంకిషన్, ఏఏపిసి చైర్మన్ నవనీత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూమన్న, వార్డెన్ చైతన్య, ఇతర అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి ఎమ్మెల్యే మామ మృతికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నివాళి

**యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 3 మహా న్యూస్ :** భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మామఆరె ధర్మారెడ్డి అనారోగ్యంతో మరణించారన్న వార్త తెలిసి, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వారి స్వగ్రామమైన కందగట్లకు వెళ్లి నివాళులర్పించారు.ధర్మారెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఉపాధ్యాయులను గౌరవించాలి

- **కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్**
- **టీచర్లకు ఆటల పోటీలు**
- **సందడిగా మారిన మోడ్రన్ ఇఖ్రా స్కూల్**






**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** ఉపాధ్యాయులను విద్యార్థులు గౌరవించినప్పుడే విద్యాభివృద్ధిలో ముందుకు వెళ్తారని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సుభాష్ చంద్ర బోస్ నగర్ లో ఉన్న మోడ్రన్ ఇఖ్రా స్కూల్ ల్లో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా గురువారం స్కూల్ టీచర్లకు ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా షేక్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ అజ్ఞాన అంధకారాన్ని పారద్రోలి విజ్ఞాన కాంతులు పంచుతూ దేశ అభివృద్ధికి బాటలు వేసే భావి భారత పౌరులుగా మలిచే ఉపాధ్యాయులను గౌరవించాలని కోరారు. డాక్టర్లుగా ఇంజినీర్లుగా పోలీసులుగా రాజకీయ నాయకులుగా మలిచే టీచర్లు ఏదైనా అవసరం కలిగి వారి వద్దకు వెళ్ళితే మేము వీరి వల్లే ఈ స్థాయికి వచ్చాం అని మరచిపోయి వ్యవహరించడం బాధాకరం అన్నారు. పిన్‌లాండ్ లాంటి దేశాల్లో రాష్ట్రపతి, ప్రధాన మంత్రి కన్నా ఉన్నతంగా చూస్తారని మీ హోదా ఆస్తి అంతస్తులన్నీ చిన్నప్పుడు ఈ టీచర్లు చేయిపట్టి ఓనమాలు దిద్దించడం వల్లే అని ప్రతిఒక్కరూ గుర్తించాలని కోరారు. తులసి దాస్ చెప్పినట్లు దైవం గురువు నా ముందు నిలబడితే ముందుగా గురువుకు దండం చేస్తాను ఎందుకు అంటే ఆ గురువే దైవాన్ని గుర్తించే జ్ఞానం ఇచ్చాడని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ ఈ ఒక్క రోజు మాత్రమే కాకుండా ప్రతిరోజూ ప్రతిక్షణం గురువులను గౌరవించాలని విద్యార్థులకు తెలిపారు.

**పాటలతో ఉపాధ్యాయులలో జోష్...**

ఎప్పుడు తరగతి గదిలో పుస్తకాలతో బోధించి కనిపించే టీచర్లకు స్కూల్ యాజమాన్యం ఆటల పోటీలు పెట్టడం వల్ల వారిలో "జోష్" కనిపించింది. టీచర్లు చిన్న పిల్లలు లాగా మారిపోయి కేరింతల కొడుతూ ఆటలు ఆడడంతో పాఠశాల ఆవరణమంతా సందడిగా కనిపించింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా, విజయలక్ష్మి, సల్మా, సరస్వతీ, నసరత్, జేబీషా, లతీఫా, అనితా, రుభీనా, నాజీయా, సుహాన, సల్మా జబీన్, శీరిషా తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, క్రమశిక్షణకు పెద్దపీట..

- **పారదర్శకంగా విధులు నిర్వర్తించాలి..**
- **పెండింగ్ సమస్యలను సకాలంలో పరిష్కరించాలి**
- **సింగరేణి ఏటీఎం (పర్సనల్) ఎన్. రమేష్**



**మణుగూరు, మహా :** సింగరేణి ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ, పర్సనల్ విభాగానికి సంబంధించిన విధులను బాధ్యతాయుతంగా, పారదర్శకంగా నిర్వర్తించాలని సింగరేణి అడిషనల్ జనరల్ మేనేజర్ (పర్సనల్) ఎన్ రమేష్ అధికారులను ఆదేశించారు. మణుగూరు జనరల్ మేనేజర్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఏరియా పర్సనల్ విభాగానికి సంబంధించి సంక్షేమ అధికారులు, పీఏలు, ఇతర సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 2025 క్యాలెండర్ సంవత్సరంలో 150 కంటే తక్కువ మస్టర్లు ఉన్న గైర్హాజరు ఉద్యోగులకు జారీ చేసిన ఛార్జిషీట్లు, నిర్వహించిన ఎంక్వైరీల పురోగతితో పాటు ఇతర క్రమశిక్షణ అంశాలను సమీక్షించారు. పెండింగ్ ఎంక్వైరీలను త్వరగా పూర్తి చేసి, నివేదికలను సకాలంలో సమర్పించాలని సూచించారు. ఉద్యోగుల సంక్షేమం, పర్సనల్ విభాగానికి సంబంధించిన అంశాల్లో ఎలాంటి జాప్యానికి తావివ్వకుండా చూడాలన్నారు. పీకేఓసీ, కేపీయూజీ, ఎంఎన్‌జేబీపీ, కేపీహెచ్‌పీ, ఏరియా వర్క్‌షాప్, ఏరియా హాస్పిటల్‌తో పాటు ఇతర విభాగాలకు సంబంధించిన కారుణ్య నియామకాల కేసుల పురోగతిని సమీక్షించారు. మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలకు అవసరమైన సహకారం అందిస్తూ పెండింగ్ క్లెయిమ్‌లను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. డిపెండెంట్ ఉద్యోగుల కేసుల్లో ఫైనల్ నోటీసులు, డీల్ కండోనేషన్ దరఖాస్తులు, SAPలో పెండింగ్ అంశాలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.కాంట్రాక్ట్ కార్మికుల కార్పొరేట్ అకౌంట్లను ప్రారంభించడంతో పాటు వారి వివరాలను సెంట్రా వెబ్ లో నమోదు చేయాలని, డెబిట్ కార్డుల వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. సింగరేణిపై కాంట్రాక్టర్లు దాఖలు చేసిన రిట్ పిటిషన్లు, వాటి పురోగతి, కేసుల వివరాలను సకాలంలో సమర్పించాలని చెప్పారు. ఆర్‌టీఐ కేసులను సమీక్షిస్తూ పీఐఓలకు సకాలంలో సమాచారం అందించాలని సూచించారు. సింగరేణి ఉద్యోగులకు ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ తదితర బ్యాంకుల్లో, కాంట్రాక్ట్ ఉద్యోగులకు హెచ్‌డీఎఫ్‌సీ, పీఎన్‌బీ తదితర బ్యాంకుల్లో కార్పొరేట్ శాలరీ అకౌంట్లు ప్రారంభించే ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులు, ఎగ్జిక్యూటివ్‌ల ఈమెయిల్ ఐడీలకు సంబంధించిన వివరాలు, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డులు, ఇతర టెర్మినల్ బెనిఫిట్స్‌కు సంబంధించిన పెండింగ్ అంశాలను త్వరగా పరిష్కరించాలని రమేష్ ఆదేశించారు. క్వార్టర్స్ కేటాయింపు, హౌస్‌రెంట్, హెచ్‌ఆర్‌ఏ, కార్పొరేట్ అంశాలను ఎప్పటికప్పుడు డిజిటలైజేషన్ చేయాలని, అర్హత కలిగిన పెన్షన్ హోల్డర్లకు డిజిటల్ పీపీఓలు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సీఎంపిఎఫ్ సంబంధిత క్లెయిమ్‌లు, 15 శాతం లెక్కింపులు, బిల్ ప్రాసెసింగ్‌లో పెండింగ్ అంశాలను త్వరగా పూర్తి చేయడంతో పాటు ఈపిఐఎస్ పోర్టల్ వినియోగంపై ఉద్యోగుల్లో మరింత అవగాహన కల్పించాలని సూచించారు. పర్సనల్ విభాగం ఉద్యోగులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని, సంక్షేమం, క్రమశిక్షణ అంశాలను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని రమేష్ స్పష్టం చేశారు. పెండింగ్ అంశాలను నిర్దేశిత గడువుల్లో పూర్తి చేసి సంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్ బి. శ్యామ్ ప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి కె.టి. శ్రీనివాస్, వి. రామేశ్వరరావు, డి. నరేష్, సంక్షేమ అధికారి ఎం.వి. కృష్ణ, ప్రేమిత సాయి మౌనిక, డిప్యూటీ సూపరింటెండెంట్ ఎం. నరసింహారావు, ఎండి షాహిదీన్, సీనియర్ అసిస్టెంట్ సుజాని, కుమారి శిల్ప, వినయ్‌తో పాటు వివిధ విభాగాల మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.






# జిల్లా స్థాయి కిసాన్ మేళా

- **ఆధునిక వ్యవసాయం పై రైతులకు అవగాహన**
- **స్టాళ్లు యంత్రపరికరాల ప్రదర్శన**



**ఆదిలాబాద్ మహా:** వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడం, రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడం ద్వారా వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు సమష్టి కృషి అవసరమని ఎంపీ గోడం నగేష్ అన్నారు.మావల మండల కేంద్రంలోని చిలుకూరి లక్ష్మీ గార్డెన్‌లో గురువారం ఆత్మ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కిసాన్ మేళాను జిల్లా కలెక్టర్ రాజర్షి షా మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎం పి మాట్లాడుతూ, దేశ జనాభాలో సుమారు 80 శాతం మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నప్పటికీ, జీడీపీలో వ్యవసాయ రంగం వాటా తక్కువగా ఉందని అన్నారు. రైతుల ఆదాయం పెంచేందుకు సంప్రదాయ సాగు విధానాలతో పాటు ఆధునిక సాంకేతికత, శాస్త్రవేత్తల సూచనలు, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల వైవిధ్యీకరణపై దృష్టి సారించాలన్నారు. ప్రాంతీయ వాతావరణ పరిస్థితులు, భూసారం, నీటి లభ్యతకు అనుగుణంగా ఆయిల్‌పామ్‌తో పాటు ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ పెంచేందుకు ఎగుమతి అవకాశాలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు ఒకే వేదికపై సమావేశమై ప్రభుత్వ పథకాలు, ఆధునిక సాగు విధానాలు, నూతన సాంకేతికతపై అవగాహన పొందేలా కిసాన్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో సేంద్రీయ వ్యవసాయం, ఆయిల్‌పామ్ సాగు, డ్రోన్ సాంకేతికత వినియోగాన్ని విస్తృతంగా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. నిరుద్యోగ గిరిజన యువతకు డ్రోన్ ఆపరేషన్‌పై శిక్షణ అందించి, బ్యాంకు రుణాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ ద్వారా తక్కువ వడ్డీతో డ్రోన్లు, ద్విచక్ర వాహనాలు తదితర వ్యవసాయ అవసరాల కోసం రుణ సదుపాయాలు పొందవచ్చని రైతులకు వివరించారు. యాసంగిలో నీటి వినియోగం తక్కువగా ఉండే పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ధాన్యం నిల్వకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా కొత్త గోదాముల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ, రైతు భరోసా, రైతు బీమా తదితర ప్రభుత్వ పథకాలు రైతు కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని తెలిపారు. శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం సాధించాలని రైతులకు సూచించారు.అనంతరం ముఖ్య అతిథులు కిసాన్ మేళాలో ఏర్పాటు చేసిన వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖలకు చెందిన స్టాళ్లతో పాటు ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాల ప్రదర్శనను సందర్శించారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక యంత్రాల వినియోగం, రైతులకు అందుబాటులో ఉన్న వివిధ సేవలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ బోథ్, ఇచ్చోడ ఆత్మ చైర్మన్లు గిమ్మ సంతోష్ రావు, రాజు, నారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, పశుసంవర్ధక శాఖ అధికారి రామారావు, ఉద్యాన శాఖ అధికారి సందీప్ కుమార్, ఆర్డీఓ రాథోడ్ రవీందర్, వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ భోజనంలో గన్నేరు ఆకులు!

- **కిష్టారం-3 కేంద్రంలో కలకలం.. ఇద్దరు తల్లులు, ముగ్గురు చిన్నారులకు అస్వస్థత**
- **సత్తుపల్లి నుంచి ఖమ్మం ఆసుపత్రికి తరలింపు..**
- **ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**








**సత్తుపల్లి, మహా :** మండల పరిధిలోని కిష్టారం గ్రామంలోని అంగన్వాడీ కిష్టారం3 కేంద్రంలో మధ్యాహ్న భోజనంలో గన్నేరు ఆకులు కనిపించాయన్న ఘటన కలకలం రేపింది. భోజనం చేసిన ఇద్దరు తల్లులు, ముగ్గురు చిన్నారులు అస్వస్థతకు గురైనట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. తొలుత వారిని సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.

**భోజనంలో గన్నేరు ఆకులు గుర్తింపు**

ఈ నెల 1న గర్భిణులు, చిన్నారుల ఆరోగ్య పరిస్థితులపై సాధారణ తనిఖీల్లో భాగంగా పత్రా స్వప్న తన కుమారుడు యశ్వంత్ (3), పత్రా రమ్య తన కుమారుడు రియాన్స్ (2), తోట కుమారి తన కుమార్తె తన్మయి (3)తో కలిసి అంగన్వాడీ కేంద్రానికి హాజరయ్యారు. వైద్య పరీక్షల అనంతరం కేంద్రంలో మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం చేస్తున్న సమయంలో ఆకుకూరతో పాటు గన్నేరు ఆకులు ఉన్నట్లు పత్రా స్వప్న గుర్తించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం ఐదుగురూ అస్వస్థతకు గురైనట్లు పేర్కొన్నారు.

**వంటలోకి విషపూరిత ఆకులు ఎలా వచ్చాయి?**

అంగన్వాడీ కేంద్రంలో తయారు చేసిన పప్పుకూరలో ఆకుకూరతో పాటు గన్నేరు ఆకులు కలిసినట్లు బాధిత కుటుంబ సభ్యులు చెబుతున్నారు. గన్నేరు ఆకులు విషపూరితమైనవని తెలిసినప్పటికీ అవి వంటలోకి ఎలా వచ్చాయన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఆహార తయారీ సమయంలో తనిఖీలు, పర్యవేక్షణ ఏ మేరకు జరిగాయన్న అంశంపైనా విచారణ జరపాలని గ్రామస్థులు కోరుతున్నారు.



**బ్బంది గైర్హాజరుతోనేనా?**

బీసీ హాస్టల్ సమీపంలోని కిష్టారం3 అంగన్వాడీ కేంద్రంలో టీచర్ కృష్ణకుమారి, పర్మినెంట్ ఆయా డి.నాగమణి విధులు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నాగమణి గత నెల 3న అనారోగ్య కారణాలతో మెడికల్ లీవ్‌కు దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో ఆమె స్థానంలో దార్ల సరోజినిని ఆయాగా నియమించినట్లు పేర్కొన్నారు. కొత్తగా నియమితులైన ఆయా వంట విధానాన్ని పర్యవేక్షించడంలో నిర్లక్ష్యం జరిగిందా? అన్న అంశంపై విచారణ చేపట్టాలని బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

**మూడు రోజులుగా గోప్యత ఎందుకు?**

ఘటన జరిగిన వెంటనే పూర్తి వివరాలు వెల్లడించకుండా మూడు రోజుల పాటు విషయాన్ని గోప్యంగా ఉంచారన్న ఆరోపణలపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్నారుల ఆరోగ్యానికి సంబంధించిన సున్నితమైన ఘటనపై అధికారులు, అంగన్వాడీ సిబ్బంది వ్యవహరించిన తీరుపై ప్రశ్నలు సంధిస్తున్నారు. ఘటనపై పూర్తి వివరాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

**కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్**

ఘటన విషయం తెలుసుకున్న స్థానిక తహసీల్దార్ (ఎమ్మార్వో) అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించినట్లు తెలిసింది. కేంద్రంలోని పరిస్థితులు, ఆహార తయారీ విధానం, సిబ్బంది పర్యవేక్షణ తదితర అంశాలపై వివరాలు సేకరించినట్లు సమాచారం. ఆహార నమూనాలపై కూడా పరిశీలన జరిపినట్లు తెలిసింది.

**సమగ్ర దర్యాప్తు చేయాలి**

టనకు అసలు కారణాలను నిగ్గు తేల్చేందుకు సమగ్ర దర్యాప్తు చేపట్టాలని బాధిత కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులకు అందించే ఆహార నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు ఆహార తయారీ, పంపిణీ ప్రక్రియపై కట్టుదిట్టమైన నిఘా పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**చిన్నారుల ఆరోగ్యం నిలకడ: సూపర్‌వైజర్ రజిని**

కిష్టారం అంగన్వాడీ కేంద్రంలో భోజనం చేసిన పత్రా యశ్వంత్, పత్రా రియాన్స్, తోట తన్మయి ముగ్గురు చిన్నారుల ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని సూపర్‌వైజర్ రజిని తెలిపారు. చిన్నారులు కావడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారని, ఖమ్మంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం వైద్యుల సూచన మేరకు వారిని డిశ్చార్జి చేసి తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు.

మహా పత్రిక

WWW.MAHAADAILY.COM | జనరల్ వార్తలు | GENERAL NEWS | శుక్రవారం, హైదరాబాద్ | 04-09-2026

ANN తెలుగు




## మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10 వేల వేతనమివ్వాలి..

**పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలి..**
**ఎంఈఓ కార్యాలయం ఎదుట సీఐటీయూ ధర్నా..**

**మణుగూరు, మహా :** మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గద్దల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో మణుగూరు ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్మికులు తమ డిమాండ్లతో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గద్దల శ్రీనివాస్ మాట్లాడుతూ.. వేలాది మంది విద్యార్థులకు ప్రతిరోజూ భోజనం వండి పెడుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు చాలాకాలంగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా వారి వేతనాలను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి మధ్యాహ్న భోజన కార్మికుడికి నెలకు కనీసం రూ.10 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. వంటకు అవసరమైన సరుకులను ప్రభుత్వమే పూర్తిస్థాయిలో ఉచితంగా అందించాలని, కార్మికులకు సంబంధించిన బిల్లులను ప్రతి నెలా సకాలంలో చెల్లించాలని కోరారు. వంట గ్యాస్ సౌకర్యాన్ని ప్రభుత్వమే కల్పించడంతో పాటు కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ వంటి సామాజిక భద్రతా సౌకర్యాలను వర్తింపజేయాలని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల శ్రమను ప్రభుత్వం గుర్తించాలని కోరారు. వారి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గద్దల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో మధ్యాహ్న భోజన కార్మికులు, సీఐటీయూ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## గణేష్ ఉత్సవాలపై సమీక్ష: జిల్లా కలెక్టర్

- **శాంతియుతంగా సురక్షితంగా ఉత్సవాలు జరుపుకోవాలని**
- **జిల్లాలోని శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలి**
- **జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, ఘనంగా నిర్వహించాలి, వినాయక చవితి పండుగను పురస్కరించుకుని జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా శాంతియుతంగా, సురక్షితంగా ఉత్సవాలు నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయంలో గణేష్ చవితి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ డా. కె. కిరణ్మయితో కలిసి డీసీపీలు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ అధికారులు, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 14న వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమై, 24న నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో మండపాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో పాటు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. గణేష్ శోభాయాత్ర మార్గాల్లో గుంతలు, దెబ్బతిన్న రహదారులకు ప్యాచ్‌వర్క్ చేపట్టాలని, నిమజ్జన ప్రదేశాల్లో క్రేన్లు, బారికేడింగ్, వేదికలు, మొబైల్ టాయిలెట్లు, తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్డీఓలు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, పోలీసు అధికారులు సమన్వయంతో ప్రతి ఉత్సవ కేంద్రాన్ని ముందుగానే పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. విద్యుత్ సరఫరా, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ వైర్లు, కనెక్షన్లు తదితర అంశాలను విద్యుత్ శాఖ నిపుణుల సహకారంతో తనిఖీ చేయాలని సూచించారు. ఉత్సవ మండపాలు, విగ్రహాల ఏర్పాటు ప్రదేశాలను సురక్షితంగా ఎంపిక చేసి, అవసరమైన అనుమతులు తప్పనిసరిగా పొందాలని, మండపాల నిర్మాణం పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రదేశాలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉత్సవాల సందర్భంగా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రాంతాల్లో అదనపు పోలీస్ బందోబస్తు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. మండపాల వద్ద పరిశుభ్రత, ఫాగింగ్, పారిశుద్ధ్య చర్యలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వేలాడుతున్న విద్యుత్ తీగలను సరి చేయాలని సూచించారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో వాహనాల్లో యాంత్రిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు తనిఖీలు చేపట్టాలని, నిమజ్జన మార్గాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు, వంగిన చెట్లు తదితర ప్రమాదకర అంశాలను తొలగించాలని తెలిపారు. చెరువుల వద్ద అవసరమైన సంఖ్యలో క్రేన్లు, బారికేడింగ్, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి భక్తుల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మున్సిపల్, పోలీస్, రెవెన్యూ, విద్యుత్, వైద్య, ఆర్‌అండ్‌బీ తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు, కంట్రోల్ రూమ్, వేగవంతమైన స్పందన వ్యవస్థను ఏర్పాటు చేసి, ఎక్కడైనా సమస్య తలెత్తిన వెంటనే స్పందించేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో, ఎలాంటి ప్రమాదాలు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని కోరారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి శశిధర్ మాట్లాడుతూ... గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, నిమజ్జన ప్రదేశాల్లో తగినన్ని క్రేన్లు, నిరంతర విద్యుత్ సరఫరా, భద్రతా ఏర్పాట్లు కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ కె.కిరణ్మయి, జిల్లా రెవెన్యూ అధికారి శారదాదేవి, మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి స్టేట్ ఎగ్జిక్యూటివ్ రవీందర్ రెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఛైర్మన్ కె.నిరంజన్, సెక్రెటరీ సాయికిరణ్ చారి, వైస్ ప్రెసిడెంట్ టి.ఆనంద్ గౌడ్, ఆర్డీఓలు శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ అధికారులు, ఆర్‌అండ్‌బీ అధికారులు, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి కాంగ్రెస్‌కు కొత్త మండల అధ్యక్షులు

**పెద్దపల్లి, సెప్టెంబర్ 3, మహా :** పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా హైకమాండ్ కీలక నిర్ణయం తీసుకుంది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ అనుమతితో జిల్లాలోని వివిధ మండలాలకు కొత్త అధ్యక్షులను నియమించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ బుధవారం నియామక పత్రాలను విడుదల చేశారు. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపారు.మంథని నియోజకవర్గంలో మంథని మండలానికి విల్ ప్రసాద్, ముత్తారానికి దొద్ద బాలరాజు, రామగిరికి తుమ్మసారం గౌడ్, కమాన్‌పూర్‌కు సయ్యద్ అన్వర్‌ను నియమించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పెద్దపల్లి మండలానికి కట్లూరి సుధాకర్ రెడ్డి, పెద్దపల్లి టౌన్‌కు భూతగడ్డ సంపత్, ఓదెలకు మూల శ్రీనివాస రెడ్డి, కాల్వ శ్రీరాంపూర్‌కు గజవేన సదయ్య, సుల్తానాబాద్‌కు చిలుక సతీష్, సుల్తానాబాద్ టౌన్‌కు వి. అభ్యుదయ గౌడ్, ఎలిగేడు మండలానికి సామ రాకేష్ రెడ్డి, జూలపల్లికి బొజ్జ శ్రీనివాస్‌ను నియమించారు.రామగుండం నియోజకవర్గంలోని అంతర్గాం మండలానికి సింగం కిరణ్, పాలకుర్తికి ముక్కెర శ్రీనివాస్, ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మారం మండలానికి తాళ్లపల్లి రూపేష్ నాయక్‌ను నియమించారు. నూతన మండల అధ్యక్షులు గ్రామస్థాయి నుంచి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో చురుకైన పాత్ర పోషించాలని రాజ్ ఠాకూర్ సూచించారు. నూతన అధ్యక్షులకు జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.



## మల్‌రెడ్డి సారథ్యంలో నియోజకవర్గం అభివృద్ధి

- **ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ నేతల సంబురాలు**
- **1000రోజుల ప్రజాపాలన పూర్తి సందర్భంగా వేడుకలు**
- **సీఎం, పీసీసీ చీఫ్, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం**

**ఇబ్రహీంపట్నం , మహా:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1,000 రోజులు పూర్తైన సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గవ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు సంబురాలు నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం.... శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కీలక అభివృద్ధి కార్యక్రమాలు, ఊహించనిస్థాయిలో అమలవుతున్న సంక్షేమ పథకాల పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవాలు జరుపుకున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, ఉత్సవాలు జరిపారు. తుర్కయంజాల్ చెరువు కట్ట వద్ద, మున్సిపల్ కార్యాలయం ముందు, అంబేద్కర్ విగ్రహం వద్ద మున్సిపల్ మాజీ ఛైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధారాంరెడ్డి నేతృత్వంలో పార్టీ నేతలు వేడుకలు నిర్వహించారు. ఆదిభట్లలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అటు, మంచాల మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబురాలు నిర్వహించారు. పదేళ్ల కుటుంబ, నిర్బంధ బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా జీవించలేని గడీల పాలనకు విముక్తి లభించి వెయ్యి రోజులు గడిచిందని కాంగ్రెస్ నేతలు అన్నారు. పోలీసుల నిర్బంధాలు, ఆంక్షలు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజాకాంక్షల మేరకు ప్రజాప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు.

**మల్‌రెడ్డి సారథ్యంలో నియోజకవర్గం అభివృద్ధి...**

మల్‌రెడ్డి రంగారెడ్డి సారథ్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి నిధుల కేటాయింపులో ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యమిస్తోందని కాంగ్రెస్ నేతలు తెలిపారు. గత దశాబ్దానికి పైగా కాలంగా ఇక్కడి నుంచి గెలిచిన వారు తమ స్వార్థ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి సారించారని ఆరోపించారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి లేని విధంగా ఇబ్రహీంపట్నం ప్రాంతానికి నిధులు తెచ్చి అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మల్‌రెడ్డి రంగారెడ్డి మార్చుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ గురునాథ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ భూపతిగల్ల మహిపాల్, సీనియర్ నేతలు ఈసీ శేఖర్‌గౌడ్, కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, రమాకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ 'ఏ' బ్లాక్ ప్రెసిడెంట్ పాండురంగారెడ్డి, 'బి' బ్లాక్ ప్రెసిడెంట్ భాస్కరాచారి, మహిళా నేతలు కొత్తకుర్మ మంగమ్మ, గుండమోని జయమ్మ ఇబ్రహీంపట్నం, మంచాల మండలాల పార్టీ అధ్యక్షులు లింగం, నరేందర్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం టౌన్ పార్టీ అధ్యక్షులు గౌస్‌పాష, డివిజన్ల అధ్యక్షులు శ్రీనివాస్, ఐలయ్య, రజినీకాంత్, యూత్‌కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు సికిందర్‌రెడ్డి, అయన్‌పటేల్, కౌన్సిలర్లు, వివిధ గ్రామాలు సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## ప్రతి ఇంటా మొక్కలు నాటాలి

- **మొయినాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సోనియా దర్శన్**

**మొయినాబాద్ మహా**: మొయినాబాద్ మున్సిపాలిటీలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ మరియు పచ్చదనాన్ని పెంపొందించే లక్ష్యంతో ప్రతి ఇంటికి 5 మొక్కలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ షాబాద్ సోనియా దర్శన్ ముఖ్య అతిథిగా పాల్గొని, తన చేతుల మీదుగా ప్రజలకు జామ, కరివేపాకు, మందార, సీతాఫలం, నిమ్మ, దానిమ్మ, మరియు పారిజాతం. మొక్కలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సోనియా దర్శన్ మాట్లాడుతూ మొక్కల పెంపకంతోనే భావితరాలకుమనుగడ సాధ్యమవుతుందని, భవిష్యత్ తరాలకు సహజ వనరులను అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని భావితరాలకు అందించాలంటే విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించి చెట్లుగా పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రకృతి సంపదను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడు తమ ఇళ్లపరిసరాలలో మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ షేక్ వాజిద్, ఈఈ సుకృత రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ కుమార్, మొయినాబాద్ మున్సిపల్ వార్డు సిబ్బంది మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## నీటి సరఫరాలో అంతరాయం

**ప్రజలు సహకరించాలని కోరిన మున్సిపల్ కమీషనర్**

**ఆదిలాబాద్ మహా :** పట్టణంలోని రైల్వే అండర్ బ్రిడ్జి అవతల ఉన్న సుమారు 3 కాలనీలకు, అలాగే భాగ్యనగర్ ట్యాంక్, మహాలక్ష్మివాడ ట్యాంక్, చిలుకూరి లక్ష్మీనగర్ పరిధిలోని సుమారు 3 వార్డులకు వారం రోజుల పాటు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. పాత ఆర్‌సీసీ 400 ఎంఎం దయా పంపింగ్ పైప్‌లైన్ దెబ్బతినడంతో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని ఇప్పటికే పలు మార్లు మరమ్మతులు చేపట్టినప్పటికీ, పైప్‌లైన్ వద్ద అధిక నీటి ఒత్తిడిని తట్టుకోలేక సమస్య పునరావృతమవుతోందని తెలిపారు. శాశ్వత పరిష్కారం కోసం పాత పైప్‌లైన్‌ను తొలగించి, రైల్వే కొత్త రోడ్డు నుంచి చిలుకూరి లక్ష్మీ నగర్ , జై జవాన్ నగర్ , తాటి గూడ , మాలక్ష్మివాడ ట్యాంక్ వరకు నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. దీంతో నీటి సరఫరాలో అంతరాయం కలగనుందన్నారు. ప్రజలకు మెరుగైన, నిరంతర నీటి సరఫరా అందించేందుకు ఈ పనులను అత్యవసరంగా చేపడుతున్నామని తెలిపారు. కావున సంబంధిత కాలనీలు, వార్డుల ప్రజలు సహకరించాలని కోరారు.



## కెసిఆర్ రాజీనామా చేయాలి

**వలిగొండలో భారీ ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు**

**వలిగొండ సెప్టెంబర్ 3 మహా న్యూస్** : ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఏనాడు ప్రజల బాగోగులు పట్టించుకోని బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాజీనామా చేయాలని వలిగొండ మండల కేంద్రంలో గురువారం రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాలతో భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశంతో మండల పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ ఆధ్వర్యంలో వలిగొండ మండల కేంద్రంలో తొర్రూర్ క్రాస్ రోడ్డు నుండి వలిగొండ బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి మాట్లాడుతూఫామ్ హౌస్ కి పరిమితమైన ప్రతిపక్ష నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజీనామా చేయాలని అన్నారు ప్రధాన ప్రతిపక్షంగా ఉంటూ ప్రతిపక్ష నాయకునిగా ఏనాడు అసెంబ్లీలో అడుగుపెట్టని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన ధ్వజమెత్తారురాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ధనిక రాష్ట్రంగా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి సంక్షేమ పథకాలకు నిధులు లేకుండా చేసిన కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడిగా ఏనాడూ రాష్ట్ర ప్రజలను పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం అందించే సౌకర్యాలను వినియోగించుకుంటూ ఫామ్ హౌస్ లో ఉంటూ ప్రజలను పట్టించుకోని కెసిఆర్ వెంటనే రాజీనామా చేయాలన్నారుకాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు

## 1000 రోజులు కాంగ్రెస్ పాలన పై విమర్శలు చేసిన మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి

- **బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు మహాధర్నా**

**వలిగొండ సెప్టెంబర్ 3 మహా న్యూస్** : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి 420 హామీలు ఇచ్చి మోసం చేసిన దానిపై రాష్ట్రవ్యాప్తంగా బి ఆర్ ఎస్ శ్రేణులు ఏడు రోజుల కార్యక్రమాన్ని ర్వహించడం జరుగుతుందని గురువారం రోజు మహాధర్న కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి హాజరై మాట్లాడుతూరాష్ట్రంలో కాంగ్రెస్ పాలన రాక్షస పాలన కొనసాగిస్తుందని అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు చేసింది ఏమీ లేదని భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. ప్రజా



వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులుదగ్గరలో ఉన్నాయనివచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. అధికారంలోకి రావడానికి ఆరు గ్యారెంటీ హామీలను వందరోజులు అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులైనా ఇంత వరకు హామీలను అమలు చేయక ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే తగిన బుద్ధి చెప్పడం జరుగుతుందని ఆయన అన్నారు. జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో 24 గంటల కరెంటు రైతులకు అందించిన వారిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 12 గంటల కరెంటు కూడా రైతులకు అందించడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. అనంతరం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో కొనసాగుతూ రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో నిలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని 27వ స్థానానికి దిగజార్చారని ఈ సందర్భంగా ఆయన ఎద్దేవా చేశారు. కెసిఆర్ అమలు చేసిన అభివృద్ధి పథకాలను కొనసాగించకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాజీ జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి రాష్ట్ర నాయకులు పైళ్ల రాజవర్ధన్ రెడ్డి రాష్ట్ర నాయకులు వంగాల వెంకన్న గౌడ్ ముద్దసాని కిరణ్ రెడ్డి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ పలుసం రమేష్ సురకంటి వెంకట రెడ్డి వలిగొండ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జానీ అప్రోజ్ పలుసం రాజు అయిటిపాముల సత్యనారాయణ కళ్లెం మారయ్య నలబోలు నరసింహ కాసుల కృష్ణ జోగు అంజయ్య ఆకుల వెంకన్న ఎండి అజ్జు బిఆర్ఎస్ పార్టీ వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## పారదర్శకంగా కార్మికులకు క్వాటర్ల పంపిణీ

మందమర్రి, మహా : మందమర్రి సింగరేణి సి.ఈ.ఆర్ క్లబ్ గురువారం ఎన్.సి.డబ్ల్యూ.ఏ కార్మికులకు క్వార్టర్ల కౌన్సెలింగ్ పారదర్శకంగా నిర్వహించామని సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్ తెలిపారు. ఏరియాలో105 కాళీ క్వార్టర్లు అందుబాటులో ఉండగావాటి కొరకు 88 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని వెల్లడించారు.సంస్థ గత నిబంధనల ప్రకారం సీనియారిటీ ప్రాతిపదికన 24 మంది అర్హులైన ఉద్యోగులకు కౌన్సిలింగ్ ద్వారా క్వార్టర్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ (పర్సనల్ డిపార్ట్మెంట్) యం. రాయలింగు, మేనేజ్మెంట్ ట్రైనీ సివిల్ ఆర్ వీణ పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతి ఇంటా మొక్కలు నాటాలి

- **మొయినాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సోనియా దర్శన్**

**మొయినాబాద్ మహా**: మొయినాబాద్ మున్సిపాలిటీలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ మరియు పచ్చదనాన్ని పెంపొందించే లక్ష్యంతో ప్రతి ఇంటికి 5 మొక్కలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ షాబాద్ సోనియా దర్శన్ ముఖ్య అతిథిగా పాల్గొని, తన చేతుల మీదుగా ప్రజలకు జామ, కరివేపాకు, మందార, సీతాఫలం, నిమ్మ, దానిమ్మ, మరియు పారిజాతం. మొక్కలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సోనియా దర్శన్ మాట్లాడుతూ మొక్కల పెంపకంతోనే భావితరాలకుమనుగడ సాధ్యమవుతుందని, భవిష్యత్ తరాలకు సహజ వనరులను అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని భావితరాలకు అందించాలంటే విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించి చెట్లుగా పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రకృతి సంపదను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడు తమ ఇళ్లపరిసరాలలో మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ షేక్ వాజిద్, ఈఈ సుకృత రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ కుమార్, మొయినాబాద్ మున్సిపల్ వార్డు సిబ్బంది మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## సంకల్ప్ కు రిమ్స్ ఎంపిక

**ఆదిలాబాద్ మహా:** కేంద్ర ప్రభుత్వం ద్వారా అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలవుతున్న సంకల్ప్' ప్రాజెక్టు కింద ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆసుపత్రి చిన్న పిల్లల విభాగం ఎంపిక కావడం శుభపరిణామమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్ పర్సన్ డాక్టర్ కవిత రెడ్డి తో కలిసి వైద్య శాఖ అధికారులతో సంకల్ప్ ప్రాజెక్ట్, రిమ్స్‌లో వైద్య సేవలు, ఇతర అంశాలపై ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రిమ్స్ ఆసుపత్రిలోని చిన్న పిల్లల విభాగంలో అందుతున్న వైద్య సేవలు, అక్కడ అందుబాటులో ఉన్న వసతులు, మౌలిక సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయని అన్నారు. మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం అవసరమైన సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాథోడ్ జైసింగ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సాధన, ఇతర వైద్య బృందం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు చేరువగా పరిపాలనా సేవలు

**నూతన ఎంఆర్‌ఓ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్**

**పాలకుర్తి, సెప్టెంబర్ 3, మహా:** పాలకుర్తి మండల ప్రజలకు పరిపాలనా సేవలు మరింత చేరువ చేసేందుకు నూతన తహసీల్దార్, సంయుక్త సబ్ రిజిస్ట్రార్, ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కార్యాలయాలను రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్‌ఠాకూర్ ప్రారంభించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు వేగంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్వరలో పాలకుర్తిలో ఎం.పీ.డీ.ఓ కార్యాలయం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. మహిళల కోసం రూ.2 కోట్లతో మహిళా భవన్ నిర్మించనున్నట్లు చెప్పారు. మండలాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచుతామని హామీ ఇచ్చారు. అనంతరం మహిళలకు నూతన డిజిటల్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# రైల్వే కనెక్టివిటీతో భద్రాచలానికి కొత్త శోభ

- **రైల్వే రవాణా అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్**
- **పాండురంగాపురం–మల్కన్‌గిరి రైల్వే లైన్‌లో సాకేతపురి వరకు పనులకు లైన్ క్లియర్**
- **రైల్వే లైన్ పనులను ముందుగా చేపట్టాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి**
- **మంత్రి విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్**




**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధికి కీలకమైన పాండురంగాపురం-మల్కన్‌గిరి రైల్వే లైన్‌కు మరోసారి కదలిక వచ్చింది. వివిధ కారణాలతో పూర్తి ప్రాజెక్టు ఆలస్యమవుతున్న నేపథ్యంలో ప్రస్తుత దశలో పాండురంగాపురం నుంచి మధ్యలోని సాకేతపురి (సారపాక) వరకు సుమారు 16 కి.మీ. రైల్వే లైన్ పనులను ముందుగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరారు. మంత్రి తుమ్మల విజ్ఞప్తిపై కేంద్ర రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించి ఈ మార్గంలో పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**పూర్తి ప్రాజెక్టుకు పలు అవరోధాలు..**

రైల్వే మంత్రితో జరిగిన చర్చలో పాండురంగాపురం-మల్కన్‌గిరి రైల్వే లైన్ ప్రస్తుత పరిస్థితిని మంత్రి తుమ్మల వివరించారు. గతంలో రైల్వే మంత్రులుగా పనిచేసిన లాలూ ప్రసాద్ యాదవ్, మమతా బెనర్జీ, సురేశ్ ప్రభు, పీయూష్ గోయల్ హయాంలోనూ ఈ రైల్వే లైన్ ప్రతిపాదనకు అనుకూలత లభించినప్పటికీ వివిధ కారణాలతో పనులు పూర్తిస్థాయిలో ముందుకు సాగలేదని తెలిపారు.

భూసేకరణ అటవీశాఖ అనుమతులు గోదావరి వంతెనతో పాటు ఇతర రైల్వే వంతెనల నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియలు పూర్తి ప్రాజెక్టుకు ప్రధాన అవరోధాలుగా ఉన్నాయని మంత్రి వివరించారు. ఈ అంశాలన్నింటినీ పరిష్కరించి పాండురంగాపురం-మల్కన్‌గిరి పూర్తి రైల్వే లైన్‌ను నిర్మించేందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉందన్నారు.

**సాకేతపురి వరకు ముందుగా పనులు..**

పాండురంగాపురం నుంచి సాకేతపురి (సారపాక) వరకు సుమారు 16 కి.మీ మేర రైల్వే లైన్ నిర్మాణానికి పెద్దగా అవరోధాలు లేనందున ఈ దశలో ఆ పనులను ముందుగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి తుమ్మల కోరారు. పాండురంగాపురం-సాకేతపురి మధ్య రైల్వే లైన్‌కు అవసరమైన భూసేకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి అవసరమైన భూమిని రైల్వే శాఖకు అప్పగించేందుకు సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రికి తెలిపారు.

**తుమ్మల విజ్ఞప్తికి తక్షణ స్పందన..**

మంత్రి తుమ్మల విజ్ఞప్తిపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. పాండురంగాపురం-సాకేతపురి మార్గంలో పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులను ఆదేశించారు. దీంతో ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న భద్రాద్రి ప్రాంత రైల్వే కనెక్టివిటీకి తొలి అడుగు పడినట్లయింది.

**భక్తులకు మరింత చేరువలో భద్రాచలం..**

దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయానికి దేశ నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఈ రైల్వే మార్గం ఎంతో ప్రయోజనకరంగా మారనుంది. సాకేతపురి వరకు రైల్వే సౌకర్యం అందుబాటులోకి వస్తే భద్రాచలం ప్రాంతానికి రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. రైల్వే కనెక్టివిటీతో భద్రాచలంలో ఆధ్యాత్మిక పర్యాటకానికి కొత్త ఊపు వచ్చే అవకాశం ఉంది. భద్రాచలం, గోదావరి పరివాహక ప్రాంతాల్లో పర్యాటక కార్యకలాపాలు విస్తరించడంతో పాటు భక్తులు పర్యాటకుల రాక పెరగడం ద్వారా స్థానికంగా ఉపాధి వ్యాపార అవకాశాలు మెరుగుపడనున్నాయి.

**పారిశ్రామిక రంగానికి రవాణా బలం..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పారిశ్రామిక రంగానికి కూడా రైల్వే కనెక్టివిటీ కీలకంగా మారనుంది. సింగరేణి, బీపీఎల్, వాటర్ ప్లాంట్లు, కేటీపీఎస్ తదితర పరిశ్రమలకు ముడిసరుకు ఉత్పత్తుల రవాణా మరింత సులభతరం కానుంది. రైల్వే సౌకర్యం అందుబాటులోకి రావడంతో కొత్త పరిశ్రమలు, పెట్టుబడులు ఆకర్షించేందుకు అనుకూల వాతావరణం ఏర్పడనుంది.

**భూసేకరణకు రాష్ట్రం సిద్ధం..**

కేంద్రం నుంచి సానుకూల స్పందన లభించిన నేపథ్యంలో పాండురంగాపురం-సాకేతపురి మధ్య భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి అవసరమైన భూమిని రైల్వే శాఖకు అప్పగించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు.పాండురంగాపురం-మల్కన్‌గిరి రైల్వే లైన్ నిర్మాణానికి ఉన్న అడ్డంకులు ఒక్కొక్కటిగా తొలగుతున్న క్రమంలో ఈ దశలో సాకేతపురి వరకు రైల్వే లైన్ అందుబాటులోకి రావడం భద్రాద్రి ప్రాంత అభివృద్ధికి కీలక మలుపుగా నిలవనుంది. ఆధ్యాత్మిక పర్యాటకం పారిశ్రామిక ప్రగతి స్థానిక ఉపాధి వ్యాపార అవకాశాలకు ఈ రైల్వే కనెక్టివిటీ మరింత బలాన్నివ్వనుంది.




## అతివలకు అండగా షీ టీం..

**ఆదిలాబాద్ మహా** : జిల్లా వ్యాప్తంగా మహిళలు, విద్యార్థినుల భద్రతకు షీ టీం బృందాలు నిరంతరం పనిచేస్తున్నాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఆగస్టు కు సంబంధించిన షీ టీం నివేదికను విడుదల చేసిన అనంతరం గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ అక్క, షీ టీం సభ్యులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.ఆగస్టు లో జిల్లా వ్యాప్తంగా షీ టీం బృందాలకు 136 ఫిర్యాదులు అందగా, వాటిపై తక్షణమే స్పందించి బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందించారు. 117 ఈపెట్టి కేసులు, 5 ఎఫ్ఐఆర్ కేసులు నమోదు చేయడంతో పాటు 14 మందికి కౌన్సెలింగ్ నిర్వహించారు. మహిళలు, విద్యార్థినులకు ఇబ్బందులు కలిగించే ఆకతాయిలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా 163 హాట్ స్పాట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ మహిళలు, విద్యార్థినుల భద్రతను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.బాల్యవివాహాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించిన షీ టీం బృందాలు ఆగస్టు నెలలో 2 బాల్యవివాహాలను అడ్డుకోవడంలో కీలక పాత్ర పోషించాయి. బాల్యవివాహాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.మహిళలు, చిన్నారులను వేధించే ఆకతాయిలపై ఎలాంటి ఉపేక్ష లేకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, అవసరమైన సందర్భాల్లో ఈపెట్టి కేసులు, ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయాలని ఎస్పీ సూచించారు. పాఠశాలలు, కళాశాలలను ఎక్కువగా సందర్శిస్తూ విద్యార్థులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవాలని, వేధింపులను అరికట్టేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు.మహిళలు, విద్యార్థినుల భద్రత, సైబర్ నేరాలు, మహిళలపై వేధింపులు, బాల్యవివాహాల నివారణ తదితర అంశాలపై జిల్లా వ్యాప్తంగా 48 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు సోషల్ మీడియా వినియోగం, వ్యక్తిగత సమాచార భద్రత, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు.షీ టీం సభ్యులు, పోలీస్ అక్కల పనితీరును సమీక్షించిన ఎస్పీ.. విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందిని అభినందించి ప్రశంస పత్రాలు, నగదు రివార్డులు అందజేసారు.మహిళలు, విద్యార్థినులకు అండగా షీ టీం బృందాలు నిరంతరం అందుబాటులో ఉంటాయని, అత్యవసర పరిస్థితుల్లో షీ టీం నెంబర్ 8712659953 లేదా డయల్ 100/112కు సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి. మౌనిక , డిఎస్పీలు జీవన్ రెడ్డి, వెంకట నరసయ్య, పట్టణ సిఐలు, షి టీం బృంద సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏఎన్‌ఎంలపై ఆన్ లైన్ పని భారం తగ్గించాలి

- **జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ వినతి**




**మంచిర్యాల, మహా** : ఏఎన్‌ఎంలపై ఆన్ లైన్ పని భారం తగ్గించాలని తెలంగాణ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు) జిల్లా కార్యదర్శి మౌలాలి డిమాండ్ చేశారు. గురువారం (సీఐటీయు) ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ కు 15 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో రెగ్యులర్, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్‌ఎంలు అందరు వివిధ సమస్యలతో సతమతమవుతున్నారని వెల్లడించారు. ఆ లక్ష్యాలను ప్రతివారం, ప్రతి నెల అధిగమించాలని తీవ్రమైన ఒత్తిడి చేస్తున్నారని వివరించారు. ఏక కాలంలో ఆఫ్ లైన్, ఆన్ లైన్ నమోదు చేయాలని చెప్పడం మూలంగా తీవ్రమైన మానసిక ఒత్తిడికి ఏఎన్‌ఎంలు గురవుతున్నారని చెప్పారు. రెగ్యులర్ ఏ.ఎన్.ఎంలకు సంబంధించి ఎల్.హెచ్.వి ట్రైనింగ్ పూర్తి కాలేదని 12,18 సంవత్సరాల స్పెషల్ ప్రమోషనల్ పోస్ట్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేయని ఫలితంగా ఏఎన్‌ఎంలు ఆర్థికంగా చాలా నష్టపోతున్నారని పేర్కొన్నారు. గతంలో మాదిరిగా ప్రభుత్వ ఖర్చుతో ఎల్.హెచ్.వి ట్రైనింగ్ ఇప్పించాలని కోరారు. ట్రైనింగ్ ఇచ్చేలోపు పెండింగ్ లో ఉన్న ఇంక్రిమెంట్స్ విడుదల చేయాలని అన్నారు. అర్హులైన ఏ.ఎన్.ఎంలకు సూపర్వైజర్ ప్రమోషన్స్ కల్పించాలని పేర్కొన్నారు. గత 3 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న 1931 ఏపీ హెచ్ఎ ఫిమేల్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలిపారు. రెగ్యులర్ అయి మిగిలి పోయిన కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఏ.ఎన్.ఎం. లందరికి వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించి, రిటైర్మెంట్స్ బెనిఫిట్స్ ఇవ్వాలని వెల్లడించారు. ప్రధానంగా ప్రతి పనికి ఆభా లింకింగ్ వలన అనేక సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. ఈ ఆభా లింకింగ్ విధానాన్ని తీసివేసి జీతంతో కూడిన ఎఫ్ టీఏ ఇవ్వాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఏఎన్‌ఎంల సమస్యల పరిష్కారానికి ఏఎన్‌ఎంలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారి సమస్యలపై చర్చించి ప్రభుత్వానికి తగిన సూచనలు పంపించి న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎన్‌ఎంలు పద్మావతి, మంగు భాయి, వసంత, విజయదర్షిన్, కృష్ణవేణి యేసు వర, సుజాత, నరసమ్మ, మీనా తదితరులు పాల్గొన్నారు.




## భూభారతి దరఖాస్తులపై సమీక్ష

**నిర్మల్, మహా** : జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూభారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూభారతి దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, వాటి పరిష్కార ప్రగతిని పరిశీలించారు.ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యానికి తావులేకుండా నిర్ణీత గడువులోగా పెండింగ్ కేసులన్నింటినీ క్లియర్ చేయాలని స్పష్టం చేశారు.ఏదైనా సాంకేతిక లేదా ఇతర కారణాలతో దరఖాస్తును తిరస్కరించాల్సి వస్తే, తిరస్కరణకు గల స్పష్టమైన కారణాలను రికార్డుల్లో తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే 22ఏ నిషేధిత జాబితాలోని భూములకు సంబంధించిన సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించి, నిబంధనల మేరకు తక్షణమే పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తుదారులకు పారదర్శకంగా, నిబంధనల ప్రకారం సేవలు అందించడంతో పాటు భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో దేవీదాస్, సంబంధిత శాఖల అధికారులు, తహసీల్దార్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## అలరించిన ఆటపాట పల్లె జానపదాలు

- **డీడీ యాదగిరి ఛానల్ ఆటపాట సీజన్–4కు ఆడిషన్స్**

**క్యాతనపల్లి, మహా** : పల్లె మట్టి పరిమళం, జానపదాల మాధుర్యంతో ఆటపాట కార్యక్రమం ఆడిషన్స్ ఆద్యంతం అలరించాయి. దూరదర్శన్ యాదగిరి టీవీ ఛానల్ ఆధ్వర్యంలో ఆటపాట సీజన్-4 పల్లె జానపదాల ఆడిషన్స్‌ను మండలంలోని శాంకరి గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ ఆడిషన్స్‌లో మంచిర్యాల జిల్లాకు చెందిన సుమారు 30 మంది గాయని, గాయకులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన కళాకారులను ప్రోత్సహించడంతో పాటు పల్లె మట్టి వాసనల నుంచి పుట్టిన అసలైన జానపదాలను వెలుగులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో డీడీ యాదగిరి ఛానల్ ఆధ్వర్యంలో ఆటపాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా మంచిర్యాల జిల్లా కళాకారుల కోసం సీజన్-4 ఆడిషన్స్ నిర్వహించారు. ఆడిషన్స్‌లో పాల్గొన్న కళాకారులు తమదైన శైలిలో పల్లె జానపదాలను ఆలపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. పల్లెల్లో ప్రాచుర్యంలో ఉన్న జానపద గీతాలను కళాకారులు ఆలపించడంతో కార్యక్రమం సందడిగా సాగింది. పల్లె పదాలను ప్రపంచానికి పరిచయం చేయాలనే సంకల్పంతో కళాకారులు ఉన్న ప్రాంతాల్లోనే ఆడిషన్స్ నిర్వహిస్తున్నామని సెలక్షన్ కమిటీ సభ్యులు ఉప్పులేటి నరేష్, గడ్డం రమేష్ తెలిపారు. కార్యక్రమానికి సీనియర్ కళాకారిణి బండ శాంకరి న్యాయనిర్ణేతగా వ్యవహరించగా, యాంకర్ నాగలక్ష్మి ఆద్యంతం ఆసక్తికరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాకారుల పాటలకు డోలక్‌పై హరీష్, డప్పుతో స్వామి సంగీత సహకారం అందించారు. డీడీ యాదగిరి ఛానల్ అధికారులు, కెమెరా యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.



## హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

- **మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, మహా** : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2026లో నోటీసుల జారీ అనంతరం సంబంధిత ఓటర్ల నుండి స్వీకరిస్తున్న ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య, వి రాములు, ప్రత్యేక ఉపపాలనాధికారి చంద్రకళ, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, డి.ఎ.ఓ. రమేష్‌లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ-2026లో హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ క్రమంలో మార్కింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఓటర్లకు జారీ చేసిన నోటీసులకు సంబంధించి ఓటర్లు అందిస్తున్న ధ్రువపత్రాల విచారణ వేగవంతం చేయాలని, అర్హత గల ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని తెలిపారు. జాబితాలో గల ఓటర్లు తమ వివరాలను సమర్పించేలా రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్ల ద్వారా చర్యలు తీసుకోవాలని, ఎస్.ఐ.ఆర్.-2026 ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఆధారాలతో బీఎల్‌ఓలకు వివరాలు అందించాలి

- **మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ**

**క్యాతనపల్లి, మహా** : తెలంగాణ సర్ ప్రక్రియలో భాగంగా మునిసిపల్ పరిధి 19వ వార్డులో ఓటర్లకు నోటీసుల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్ రంగ లక్ష్మి, మాజీ వార్డు మెంబర్ రంగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మురళీకృష్ణ మాట్లాడుతూ.. 2002 ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకుని, ప్రస్తుత ఓటర్ల వివరాల్లో తప్పులు లేదా వ్యత్యాసాలు ఉన్న వారికి నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు సంబంధిత ఆధారాలను జత చేసి బీఎల్‌ఓలకు అందించాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా సరిచేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఓటర్లు నోటీసులను నిర్లక్ష్యం చేయకుండా, తమకు సంబంధించిన వివరాలను పరిశీలించి అవసరమైన పత్రాలను నిర్ణీత సమయంలో బీఎల్‌ఓలకు అందించాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో బీఎల్‌ఓలు మంజుల, సరిత, బీఎల్‌ఏ సాయిలు పాల్గొన్నారు.



# బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికై కృషి

- **సీఎం రేవంత్ రెడ్డితో చర్చించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్**

**బెల్లంపల్లి ,మహా**: బెల్లంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి చర్చించారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను, నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన చర్యలను ఎమ్మెల్యే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా మౌలిక వసతులు, రహదారుల అభివృద్ధి, తాగునీటి సమస్య, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, పట్టణాభివృద్ధి తదితర అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించారు.బెల్లంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేసి, నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ సీఎం రేవంత్ రెడ్డి ని కోరారు. ఇప్పటికే ప్రతిపాదించిన, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త అభివృద్ధి కార్యక్రమాలకు ఆమోదం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. బెల్లంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే గడ్డం ముఖ్యమంత్రి కి వివరించారు.నియోజకవర్గ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఎమ్మెల్యే ప్రస్తావించిన అంశాలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రజల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో సమన్వయంతో పనిచేస్తూ, బెల్లంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# తాపీ సంఘం ఎన్నికల్లో అభివృద్ధి చేసే అభ్యర్థులనే ఎన్నుకోవాలి

- **బెల్లంపల్లి తాపీ సంఘం మాజీ అధ్యక్షుడు ఆవుల కొమురయ్య**



**బెల్లంపల్లి, మహా:** బెల్లంపల్లి తాపీ సంఘపు ఎన్నికల్లో సంఘం అభివృద్ధికి ,భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి పాటుపడే అభ్యర్థులను ఎన్నుకోవాలని బెల్లంపల్లి తాపీ సంఘం మాజీ అధ్యక్షుడు ఆవుల కొమురయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం నాడు ఆవుల కొమురయ్య మాట్లాడుతూ 1994 సంవత్సరంలో తాపీ సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని ఏర్పాటు చేసిన క్రమంలో తాను ఒక సభ్యుడిని పేర్కొన్నారు. సంఘం అభివృద్ధికి పలువురు చేయడం జరిగిందని ఈనెల 6వ తేదీన జరుగుతున్న తాపీ సంఘపు ఎన్నికల్లో అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న సంకరి కృష్ణ గుర్తు పడవ కాగా ,ప్రధాన కార్యదర్శిగా పోటీ చేస్తున్న ఎలగం శ్రీనివాస్ కొబ్బరి ఓటు వేయాలని సూచించారు. నేడు పాడు చేస్తున్న అభ్యర్థులు గతంలోనూ పనిచేసిన అనుభవం తాపీ సంఘ సంక్షేమానికి ఉపయోగపడుతుందని, కార్యవర్గ సభ్యులు సంఘ భవన నిర్మాణానికి మరియు సంక్షేమానికి వివిధ రకాలుగా కృషి చేయడం జరిగిందన్నారు .అదేవిధంగా ఈనెల 6వ తేదీన ఆదివారం నాడు జరుగుతున్న ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన సంఘ సభ్యులు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు . ప్రధానంగా రెండు వర్గాలు సంబంధిత ఎన్నికల్లో తమ అభ్యర్థులను పోటీలో నిలుపుకున్నాయి . ఈ సందర్భంగా పోటీ చేస్తున్న ప్యానెల్ నుండి అధ్యక్షుడు సంకరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎలగం శ్రీనివాసులు మాట్లాడుతూ తాపీ సంఘ భవన నిర్మాణానికి విశేషంగా కృషి చేయడం జరిగిందని అందులో భాగంగా నేడు జరుగుతున్న ఎన్నికలలో తమ వర్గం నుండి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించిన పక్షంలో కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని పేర్కొన్నారు .అందులో భాగంగా పలు హామీలను ప్రకటించారు. తాపీ సంఘ కార్మికులు పనిచేస్తున్న క్రమంలో పాక్షికంగా గాయాలైనప్పుడు రూ. 5000 సంఘం నుండి ఇస్తుండగా పదివేల రూపాయలు పెంపు, అదేవిధంగా ఆడపిల్ల పెళ్ళికి రూ30,000 నుండి రూ. 40 వేలు ఇస్తామని ,మరణం సంభవిస్తే దహన సంస్కారాలకు పదివేల నుండి 20 వేల పెంపు, సంఘ సభ్యుల వివాహాది శుభకార్యములకు ఉచితంగా సంఘ భవనం కేటాయించడం జరుగుతుందని, లేబర్ కార్డు లేని కార్మికులకు ఉచితంగా లేబర్ కార్డు ఇప్పించడంతోపాటు ఇన్సూరెన్స్ సదుపాయాన్ని సైతం కల్పించేలా కృషి చేస్తామని వెల్లడించారు. అందులో ఒక వర్గం నుండి సంకర కృష్ణ అధ్యక్షుడిగా, ఏలుగం శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా, మరో వర్గం నుండి దాసరి శ్రీనివాస్ అధ్యక్షుడిగా, కాసర్ల పెద్దలు ప్రధాన కార్యదర్శిగా పోటీ చేస్తున్నారు . తాపీ సంఘం ఎన్నికల్లో రెండు వర్గాలు పోటీ చేస్తుండగా ఒక వర్గానికి అధికారపక్షం మరో వర్గానికి ప్రతిపక్ష ప్రధాన పార్టీలు మద్దతును కూడగట్టుకోవడంలో సంబంధిత అభ్యర్థులు తలమునకలై విరివిగా ప్రచారం చేస్తున్నారు. ఇంతవరకు జరిగిన ఎన్నికల్లో రాజకీయ ప్రమేయం లేకుండా కేవలం సంఘ సభ్యులు మాత్రమే పాల్గొనగా నేడు తాపీ సంఘం నకు జరుగుతున్న ఎన్నికల్లో రాజకీయ పక్షాలు సైతం తమ తమ మద్దతును సంబంధిత పోటీ పడుతున్న వర్గాలకు కేటాయించడం పట్టణంలో నేడు చర్చనీయ అంశంగా మారింది.



# జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

**మందమర్రి, మహా :** 12 సెప్టెంబర్ 2026 నాడు తలపెట్టిన జాతీయా లోక్ అదాలాత్ ను సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ వీరయ్య సూచించినట్లు మందమర్రి ఎస్సై గోపతి నరేష్ వెల్లడించారు. మంచిర్యాల, చెన్నూరు, లకెట్టిపేట, బెల్లంపల్లి, మందమర్రిలో జాతీయ లోక్ అదాలత్ లను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ లోక్ అదాలత్ లో క్రిమినల్ కేసులు, సివిల్ ధావాలు, చెక్ బౌన్స్ కేసులు, పెట్టి ఇతర కేసులు రాజికి కక్షిదారులు పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి సూచనలు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు



# సేవాకార్యక్రమాలకు వారధిగా నిలుస్తున్న వాసవిక్లబ్

- **వాసవి వారోత్సవాల సందర్భంగా ఉపాధ్యాయులు, జర్నలిస్టులు, కేసీజీఫ్ దాతలకు ఘన సత్కారం**

**బెల్లంపల్లి మహా:** నిరుపేదలను గుర్తించి వారికి అవసరమైన వివిధ రకాల సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న మంచిర్యాల వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో వాసవి వారోత్సవాలను వైశ్య భవన్‌లో ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్ అంతర్జాతీయ సంస్థ పిలుపుమేరకు సెప్టెంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు వివిధ సేవా కార్యక్రమాలను వారోత్సవాల పేరిట నిర్వహిస్తున్నారు. వారోత్సవాల్లో భాగంగా వాసవి క్లబ్ అంతర్జాతీయ సంస్థ నిర్వహిస్తున్న సరస్వతి పథకానికి సహకరిస్తున్న సిల్వర్ స్టార్, గోల్డెన్ స్టార్, క్రౌన్ స్టార్ దాతలను గుర్తించి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా విద్యారంగంలో విశేష సేవలు అందిస్తున్న పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలుస్తూ సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న పాత్రికేయులను కూడా ఘనంగా సత్కరించారు. వాసవి క్లబ్‌ల ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు అండగా నిలిచి సహకరిస్తున్న గురువులను గుర్తించి సన్మానించారు.ఈ సందర్భంగా వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షులు సిరిపురం రాజేష్, ముక్తా శ్రీనివాస్, కటకం హరీష్, జిల్లా గవర్నర్ పుల్లూరి బాల మోహన్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అనేక రకాల సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు తెలిపారు. సరస్వతి పథకం ద్వారా పలువురు నిరుపేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. సమాజం లోని పేదలు, విద్యార్థులకు అండగా నిలవడమే వాసవి క్లబ్‌ల ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల వాసవిక్లబ్ అధ్యక్షుడు వెనిశెట్టి రాఘవేంద్ర, కార్యదర్శి గుండా మనోహర్, కోశాధికారి బండ శ్రీనివాస్, వనిత క్లబ్ అధ్యక్షురాలు ముక్త యామిని, కోశాధికారి వెలిశెట్టి దివ్య, క్యాబినెట్ సెక్రెటరీ సేవా కేశెట్టి వంశీకృష్ణ, కోశాధికారి కుంకుమొట్టి వెంకటేశ్వర్లు, పీఆర్వో ఉత్తురి రమేష్, రీజియన్ చైర్‌పర్సన్ సిద్ధంశెట్టి మధుశ్రీ, జోన్ చైర్‌పర్సన్ ఇరుకుల్ల సూర్యనారాయణ, కాచం మల్లికార్జున్, అంతర్జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అక్కినపల్లి రవీందర్, జిల్లా అధికారులు ఇరుకుల్ల శ్రీనివాస్, కాసం సతీష్, కొత్త సురేందర్, నాలుమాసు లావణ్య, దైద సరిత, మల్యాల సంగీత పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని రెవెన్యూ సిబ్బంది

**గంటల తరబడి ప్రజల నిరీక్షణ.. అర్జీల పరిష్కారంలోనూ జాప్యం**

**పెద్దపల్లి, మహా సెప్టెంబర్ 3:** కాల్వ శ్రీరాంపూర్ మండల రెవెన్యూ కార్యాలయంలో కొందరు అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిర్ణీత సమయానికి కార్యాలయాలకు హాజరు కాకపోవడంతో వివిధ పనుల కోసం వచ్చే ప్రజలు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే వృద్ధులు, మహిళలు, రోజువారీ కూలీలు ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు.భూ సమస్యలు, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, భూముల రికార్డులు, సర్వే తదితర పనుల కోసం ప్రతిరోజూ ప్రజలు రెవెన్యూ కార్యాలయాన్ని ఆశ్రయిస్తుంటారు. అయితే సంబంధిత అధికారి లేదా సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ఒకే పని కోసం పలుమార్లు కార్యాలయానికి రావాల్సి వస్తోందని బాధితులు పేర్కొంటున్నారు. గతంలోనూ ఇలాంటి ఆరోపణలు వచ్చినప్పటికీ పరిస్థితిలో పెద్దగా మార్పు కనిపించడం లేదని వారు అంటున్నారు.

**హాజరుపై పర్యవేక్షణ అవసరం**

ఉద్యోగుల హాజరు, విధుల నిర్వహణపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. బయోమెట్రిక్ హాజరు, హాజరు రిజిస్టర్‌ను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ ఆలస్యంగా విధులకు హాజరయ్యే, అనుమతి లేకుండా గైర్హాజరయ్యే సిబ్బందిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కార్యాలయాల్లో అధికారుల అందుబాటు, విధుల నిర్వహణకు సంబంధించిన సమాచారాన్ని పారదర్శకంగా అందించాలని కోరుతున్నారు.

**ప్రజావాణిలోనూ అదే పరిస్థితి**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలోనూ సమయపాలన పాటించకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదుదారులకు తగిన సౌకర్యాలు కల్పించి, వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**ఆకస్మిక తనిఖీలు చేయాలి**

మండల రెవెన్యూ కార్యాలయాల్లో జిల్లా ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సిబ్బంది హాజరు, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన, జవాబుదారీతనం కచ్చితంగా అమలైతేనే ప్రజల్లో ప్రభుత్వ యంత్రాంగంపై నమ్మకం మరింత పెరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# విద్యతోనే విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్తు

- **వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
- **ఒక్కరోజు టీచర్ గా మారిన జిల్లా కలెక్టర్**
- **పిల్లలతో మమేకమై విద్యాబోధన చేసిన కలెక్టర్**



**వరంగల్, సంగెం మహా** ;విద్యతోనే విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్తు ఉంటుందని ఉన్నతంగా జీవిస్తారని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బోధన పై ఆసక్తి, విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తే భవిష్యత్తు ఎలా ఉంటుందనే అంశాల పై జిల్లా కలెక్టర్ స్వయంగా ఒక్క రోజు ఉపాధ్యాయురాలిగా మారి విద్యార్థులతో మమేకమయ్యారు.విద్యార్థుల అభ్యాస స్థాయిని పరిశీలించడంతో పాటు వారిలో విద్య పై ఆసక్తిని పెంపొందించే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం సంగెం మండలం లోహిత గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ఆత్మీయంగా మమేకమై, ఒక్కరోజు ఉపాధ్యాయురాలిగా మారి వారికి స్వయంగా విద్యాబోధన చేశారు.తరగతి గదిలో విద్యార్థినులతో కలిసి కూర్చొని వారి చదువు తీరును పరిశీలించిన కలెక్టర్, పలు అంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా బోధించారు. విద్యార్థినులను ప్రశ్నలు అడుగుతూ వారి అభ్యాస సామర్థ్యాలను తెలుసుకున్నారు. పిల్లలు చెప్పిన సమాధానాలను ఆసక్తిగా విని, వారిని ప్రోత్సహించారు.చదువుతో పాటు క్రమశిక్షణ, పరిశుభ్రత, మంచి అలవాట్లను అలవర్చుకోవాలని విద్యార్థినులకు సూచించారు. ప్రతిరోజూ పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరై, ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా వినాలని తెలిపారు. విద్యే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు బలమైన పునాది అని పేర్కొంటూ, ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదవాలని సూచించారు.పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి అవసరమైన వాతావరణం కల్పించడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంలో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు కలెక్టర్‌తో ఉత్సాహంగా మాట్లాడి, ఆమె బోధనను ఆసక్తిగా విన్నారు. జిల్లా కలెక్టర్ స్వయంగా తరగతి గదిలో ఒక్కరోజు ఉపాధ్యాయురాలిగా మారి పాఠాలు బోధించడం విద్యార్థినుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది.కలెక్టర్ వెంట డీబీసీడీఓ పుష్పలత, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్ రావు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# ఆదికి అదృష్టం వరించేనా..?సురేఖ ఔట్..

- **మంత్రి బెర్త్‌పై ఆది శ్రీనివాస్ పేరు**
- **బీసీ కోటా.. విధేయత.. విప్ అనుభవం.. కలిసి వస్తాయా?**
- **వేములవాడకు తొలిసారి మంత్రి పదవిపై మళ్లీ జోరుగా చర్చ**



**కరీంనగర్, మహా :** మంత్రి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గవర్నర్‌కు సిఫార్సు చేయడంతో ఖాళీ కానున్న మంత్రి పదవిపై కాంగ్రెస్ వర్గాల్లో చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేరు మరోసారి తెరపైకి వచ్చింది.మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై కొంతకాలంగా వినిపిస్తున్న పేర్లలో ఆది శ్రీనివాస్ కూడా ఉన్నారు. తాజాగా ఖాళీ అయ్యే స్థానాన్ని బీసీ సామాజిక వర్గంతో భర్తీ చేయాలన్న సమీకరణం తెరపైకి వస్తే ఆయనకు అవకాశం దక్కవచ్చన్న ప్రచారం జోరందుకుంది. మున్నూరు కాపు బీసీ వర్గానికి చెందిన ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా బీసీ ప్రాతినిధ్యంతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు అదనపు ప్రాతినిధ్యం లభిస్తుందన్న లెక్కలు వినిపిస్తున్నాయి.కాంగ్రెస్ కష్టకాలంలోనూ పార్టీతో కొనసాగిన నాయకుడిగా ఆది శ్రీనివాస్‌కు గుర్తింపు ఉంది. 2023 ఎన్నికల్లో వేములవాడ నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు చేపట్టారు. పార్టీ విధేయత, రాజకీయ అనుభవం, విప్‌గా ప్రభుత్వ వ్యవహారాలపై అవగాహన, వివాదాలకు దూరంగా ఉండే వ్యక్తిత్వం ఆయనకు అనుకూల అంశాలుగా భావిస్తున్నారు. ఆదికి మంత్రి పదవి దక్కితే వేములవాడకు తొలిసారి రాష్ట్ర మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లభించే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఉమ్మడి కరీంనగర్ నుంచి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మంత్రులుగా ఉన్నారు. ఆది కూడా చేరితే జిల్లాకు నాలుగు మంత్రి పదవులు దక్కినట్లవుతుంది.అయితే ఆది శ్రీనివాస్ మంత్రి పదవి ఖరారైందని ఇప్పటివరకు అధికారిక ప్రకటన లేదు. తుది నిర్ణయం ముఖ్యమంత్రి, కాంగ్రెస్ అధిష్ఠానం చేతుల్లోనే ఉండటంతో ప్రస్తుతం ఆయన పేరు రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్న ఆశావహుల జాబితాలోనే ఉంది.

# మత్తును వీడి ఆరోగ్యకర జీవితం ఎంచుకోవాలి

- **ఆధునిక అడిక్షన్ ట్రీట్‌మెంట్ కేంద్రం ప్రారంభం**



**వరంగల్, ఎంజీఎం, మహా:** మాదకద్రవ్యాలకు బానిసైన యువతను వ్యసన విముక్తులుగా మార్చి ఆరోగ్యకర జీవితంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ఎంజీఎం ఆసుపత్రిలో ఆధునికీకరించిన అడిక్షన్ ట్రీట్‌మెంట్ ఫెసిలిటీ కేంద్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఈగల్ ఫోర్స్ సహకారంతో కేంద్రాన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేశారు. నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన కేంద్రంలో ప్రత్యేక వార్డును అందుబాటులోకి తీసుకువచ్చారు. పడకల సామర్థ్యాన్ని 10 నుంచి 20కి పెంచడంతో పాటు రోగుల భద్రత కోసం సీసీటీవీ నిఘా, ఇనుప గ్రిల్స్, పరిశుభ్రమైన వాతావరణాన్ని ఏర్పాటు చేశారు. మానసిక ప్రశాంతత కోసం క్యారమ్, చెస్ వంటి వినోద సౌకర్యాలు కల్పించారు.అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో బాధితులకు వైద్య చికిత్స, కౌన్సెలింగ్, వ్యసన విముక్తి సేవలు అందించనున్నట్లు అధికారులు తెలిపారు. కుటుంబ సభ్యులు సమస్యను దాచిపెట్టకుండా సకాలంలో చికిత్స అందించాలని సూచించారు. మత్తు పదార్థాల వ్యసనానికి సంబంధించిన సహాయం, సమాచారం కోసం **87125 84473, 87126 85299** నంబర్లను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్, ఎంజీఎం అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# రైతు సమస్యలపై బీఆర్ఎస్ ధర్నా

**సర్కారుకు గుణపాఠం చెబుదాం: కార్తీక్‌రెడ్డి**

రాజేంద్రనగర్, మహా: కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో రైతులకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శంషాబాద్ మండలం నర్కుడా గ్రామంలో నిర్వహిస్తున్న రైతు సదస్సు, నిరసన దీక్ష, ధర్నా రెండో రోజు కొనసాగింది. మాజీ జెడ్పీటీసీ బుర్కుంటా సతీష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కార్తీక్‌రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ ధాన్యాగారంగా నిలిచిందని, ప్రస్తుతం రైతులు పంటలు ఎండిపోవడం, గిట్టుబాటు ధర లేకపోవడం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, రైతు బీమా వంటి హామీలను ప్రభుత్వం పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. ఎకరానికి రూ.15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి మాట తప్పారని ఆరోపించారు.ప్రాజెక్టుల పేరుతో శంషాబాద్ ప్రాంతంలోని వ్యవసాయ భూములను ప్రభుత్వం సేకరిస్తోందని కార్తీక్‌రెడ్డి అన్నారు. రైతులకు అండగా బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# జెబిసిసిఐ ఏర్పాటుకు బిఎంఎస్ కీలక ముందడుగు

- **ఐఆర్ కోడ్ సెక్షన్ 14 నుంచి మినహాయింపు ఇవ్వాలని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖకు లేఖ**
- **బిఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య**

**క్యాతనపల్లి, మహా :** బొగ్గు పరిశ్రమలో కార్మికుల వేతన సవరణలు, సంక్షేమం, ఉద్యోగ సంబంధిత సమస్యలపై ద్వైపాక్షిక చర్చలకు మార్గం సుగమం చేసే జాయింట్ బైపార్టైట్ కమిటీ ఫర్ ది కోల్ ఇండస్ట్రీ (జెబిసిసిఐ) ఏర్పాటుకు బీఎంఎస్ కీలక ముందడుగు వేసింది.కోల్‌కతాలో సెప్టెంబర్ 3న జరిగిన కోల్ ఇండియా అపెక్స్ బోర్డు సమావేశంలో జెబిసిసిఐ ఏర్పాటు అంశంపై కీలక చర్చ జరిగినట్లు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బీఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య తెలిపారు. ఈ సమావేశంలో బీఎంఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి కోల్ ఇండియా యాజమాన్యంతో జెబిసిసిఐ ఏర్పాటుకు సంబంధించిన అంశాలపై చర్చించారు. కొత్త లేబర్ కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో జెబిసిసిఐ ఏర్పాటు విషయంలో ఎదురవుతున్న న్యాయపరమైన అంశాలను సమావేశంలో ప్రస్తావించినట్లు తెలిపారు. ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్‌లోని సెక్షన్ 14 నుంచి మినహాయింపు ఇవ్వడం ద్వారా జెబిసిసిఐ ఏర్పాటు చేసేందుకు మార్గం సుగమం చేయవచ్చని కొత్తకాపు లక్ష్మారెడ్డి సమావేశంలో వివరించినట్లు యాదగిరి సత్తయ్య పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జెబిసిసిఐ ఏర్పాటు కోసం ఐ ఆర్ కోడ్‌లోని సెక్షన్ 14 నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖకు లేఖ రాయాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి మినహాయింపు మంజూరు చేస్తే జెబిసిసిఐ ఏర్పాటుకు ఉన్న అడ్డంకులు తొలగే అవకాశం ఉందన్నారు. తద్వారా బొగ్గు పరిశ్రమలోని కార్మికుల వేతన సవరణలు, కార్మిక సంక్షేమం, ఉద్యోగ సంబంధిత సమస్యలు తదితర అంశాలపై యాజమాన్యం-కార్మిక సంఘాల మధ్య ద్వైపాక్షిక చర్చలకు మరింత అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని జెబిసిసిఐ ఏర్పాటు కోసం బీఎంఎస్ నిరంతరం కృషి చేస్తోందని యాదగిరి సత్తయ్య తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని బీఎంఎస్ తరపున కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- **డ్రైవర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి: నందకిషోర్**

**రాజేంద్రనగర్, మహా:** ఆటో, ప్రైవేట్ రవాణా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఎంఎస్ తెలంగాణ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ మహాసంఘ్ ఆధ్వర్యంలో గురువారం శంషాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద 'డ్రైవర్ జాగో' ఆందోళన నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ నందకిషోర్ మాట్లాడుతూ ఆటో, ప్రైవేట్ రవాణా కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ జేఏసీకి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఓలా, ఉబర్, ర్యాపిడో వైట్ ప్లేట్ బైకులను నిషేధించాలని, ఆటో మీటర్ ఛార్జీలు పెంచాలని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద డ్రైవర్లకు నెలకు రూ.12 వేల సాయం చేస్తామన్న హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు.





మహా పత్రిక
WWW.MAHAADAILY.COM | సినిమా వార్తలు | MOVIE NEWS | బుధవారం, హైదరాబాద్ | 12-08-2026
ANN తెలుగు





## కథ కంటే ఒప్పించే కళ ముఖ్యమా?

ఒక మంచి కథ రాసుకుంటే సినిమా వెంటనే పట్టాలెక్కుతుందా? లేక ఆ కథను నిర్మాతలు, ఎగ్జిక్యూటివ్‌లు, హీరోలు వంటి పలువురిని మెప్పించి, ఒప్పించినప్పుడే ప్రాజెక్ట్ ముందుకు సాగుతుందా? ప్రస్తుతం టాలీవుడ్‌లో ఈ అంశంపై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. 'రంభ ఊర్వశి మేనక' సినిమా ప్రమోషన్స్‌లో అల్లరి నరేష్ చేసిన వ్యాఖ్యలు ఈ చర్చకు కారణమయ్యాయి. సినిమా నిర్మాణం కోసం దర్శకుడు నిర్మాణ సంస్థలోని వివిధ స్థాయిల్లో ఉన్న వ్యక్తులను కథతో ఒప్పించాల్సి వచ్చిందనే విషయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.గతంలో కథ నచ్చితే నిర్మాత, హీరో కలిసి సినిమాను ముందుకు తీసుకెళ్లే పరిస్థితి ఉండేది. అయితే ఇప్పుడు పెద్ద నిర్మాణ సంస్థల్లో నిర్ణయ ప్రక్రియ మరింత క్లిష్టంగా మారింది. కథను వివిధ కోణాల్లో పరిశీలించడం, మార్కెట్ అవకాశాలను అంచనా వేయడం, బడ్జెట్‌కు సరిపోతుందా లేదా చూడటం వంటి అంశాలు కీలకంగా మారాయి. ఒకరికి నచ్చిన కథ మరొకరికి నచ్చకపోవచ్చు. దీంతో దర్శకుడు తన కథను చెప్పడమే కాకుండా, దాని ప్రత్యేకతను, ప్రేక్షకులకు ఎందుకు నచ్చుతుందో కూడా వివరించాల్సి వస్తోంది.వివిధ వయసులు, అనుభవాలు ఉన్నవారు కథను పరిశీలించడం వల్ల కొన్ని ప్రయోజనాలు ఉన్నాయి. కథలోని లోపాలను ముందుగానే గుర్తించి సరిదిద్దుకునే అవకాశం ఉంటుంది. అయితే అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకునే క్రమంలో కథలోని అసలు భావోద్వేగం, సహజత్వం, కొత్తదనం దెబ్బతినే ప్రమాదం కూడా ఉంది. ప్రత్యేకమైన ఆలోచన చివరకు అందరికీ నచ్చేలా మార్చే ప్రయత్నంలో సాధారణ కథగా మారకూడదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ప్రస్తుత పరిస్థితుల్లో దర్శకుడి బాధ్యత కేవలం కథ రాయడం, సినిమా తెరకెక్కించడం మాత్రమే కాదు. తన ఆలోచనను నిర్మాతలకు సమర్థంగా వివరించి, ప్రాజెక్ట్‌పై నమ్మకం కలిగించడం కూడా అతడి పనిలో భాగమైంది. అయితే ఎన్నో ఫిల్టర్లు దాటిన సినిమా విజయం సాధిస్తుందని హామీ లేదు. చివరికి ప్రేక్షకుల తీర్పే కీలకం. కథను మెరుగుపరిచే సూచనలు అవసరమే అయినా, దర్శకుడి సృజనాత్మక స్వేచ్ఛను కాపాడినప్పుడే బలమైన కంటెంట్ తెరపై ప్రభావం చూపుతుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

## నైజాంలో 'ఇరుముడి' దూకుడు

బాక్సాఫీస్ వద్ద మాస్ మహారాజా రవితేజ నటించిన తాజా చిత్రం 'ఇరుముడి' జోరు కొనసాగిస్తోంది. ఎమోషనల్ కథాంశంతో పాటు విజువల్ ట్రీట్‌గా తెరకెక్కిన ఈ సినిమా విడుదలైనప్పటి నుంచి ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వసూళ్ల పరంగా దూసుకెళ్తోంది. తాజాగా నైజాం ప్రాంతంలో మరో కీలక మైలురాయిని అందుకున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. కేవలం 13 రోజుల్లోనే నైజాం వ్యాప్తంగా రూ.76 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించి రూ.75 కోట్ల క్లబ్‌లోకి అధికారికంగా అడుగుపెట్టింది.నైజాం మార్కెట్‌లో భారీ వసూళ్లు సాధించడం అంత సులభం కాదు. ఇప్పటివరకు కొన్ని భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రాలు మాత్రమే రూ.100 కోట్ల గ్రాస్ మార్క్‌ను అందుకున్నాయి. ఈ నేపథ్యంలో 'ఇరుముడి' కూడా అదే దిశగా వేగంగా సాగుతుండటం ఆసక్తిని పెంచుతోంది. కొత్త సినిమాలు థియేటర్లలోకి వచ్చినప్పటికీ ఈ చిత్రానికి ప్రేక్షకుల ఆదరణ కొనసాగుతోందని, ముఖ్యంగా వారాంతాల్లో పలు షోలు హౌస్‌ఫుల్ అవుతున్నాయని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.ఈ సినిమాకు నైజాం ప్రాంతంలో జరిగిన బిజినెస్‌తో పోలిస్తే ప్రస్తుత వసూళ్లు గణనీయంగా ఉండటం విశేషంగా మారింది. సుమారు రూ.7 కోట్ల థియేట్రికల్ బిజినెస్‌తో విడుదలైన 'ఇరుముడి' ఇప్పటికే అందుకు అనేక రెట్లు అధికంగా గ్రాస్ రాబట్టినట్లు తెలుస్తోంది. దీంతో చిత్రాన్ని కొనుగోలు చేసిన డిస్ట్రిబ్యూటర్లకు భారీ లాభాలు దక్కుతున్నాయని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.ఇదే జోరు మరికొంత కాలం కొనసాగితే ఫుల్ రన్ ముగిసేలోపు నైజాం ప్రాంతంలో రూ.100 కోట్ల గ్రాస్ మార్క్‌ను కూడా 'ఇరుముడి' అందుకునే అవకాశం ఉందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. రవితేజ మాస్ ఇమేజ్‌కు, సినిమాకు వచ్చిన స్పందన తోడవడంతో ఈ చిత్రం నైజాం బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డుల దిశగా దూసుకెళ్తోంది.





## స్టన్నింగ్ లుక్‌లో మృణాల్ థాకూర్

ప్రముఖ నటి మృణాల్ థాకూర్ మరోసారి తన అందం, స్టైల్‌తో అభిమానులను ఆకట్టుకుంది. ఐవరీ రంగు లెహంగాచోళీ, అందుకు సరిపోయేలా డిజైన్ చేసిన ఫ్లోయింగ్ కేప్‌లో ఆమె ఇచ్చిన స్టన్నింగ్ పోజులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. "Ivory it is!" అంటూ తన ఫొటోలకు క్యాప్షన్ ఇచ్చిన మృణాల్.. సంప్రదాయ వస్త్రధారణలోనూ తనదైన మోడ్రన్ ఎలిగెన్స్‌ను చూపించింది.

భారీగా ఎంబ్రాయిడరీ చేసిన ఐవరీ లెహంగాచోళీపై మెరిసే అలంకరణలు ఆమె లుక్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సింపుల్ మేకప్, సహజమైన అందం, సొగసైన పోజులతో మృణాల్ చూపు తిప్పుకోనివ్వని విధంగా కనిపించింది. స్టైలిస్టులు అంజలి, స్నేహల్ రూపొందించిన స్టైలింగ్‌కు, అదితి గుప్తా డిజైన్ చేసిన దుస్తులు మరింత హైలైట్‌గా నిలిచాయి. ఫ్యాషన్‌తో పాటు సంప్రదాయ అందాన్ని కలగలిపిన ఈ లుక్‌కు నెటిజన్ల నుంచి మంచి స్పందన వస్తోంది.1992 ఆగస్టు 1న మహారాష్ట్రలోని ధులేలో జన్మించిన మృణాల్ థాకూర్ తొలుత టెలివిజన్ రంగంలో తన కెరీర్‌ను ప్రారంభించింది. 'కుంకుమ్ భాగ్య' వంటి సీరియళ్లతో బుల్లితెర ప్రేక్షకులకు చేరువైన ఆమె, ఆ తర్వాత సినిమాల వైపు అడుగులు వేసింది. 2014లో విడుదలైన మరాఠీ చిత్రం 'విట్టి దండు'తో వెండితెరపై అరంగేట్రం చేసింది. అనంతరం 'లవ్ సోనియా' చిత్రంతో బాలీవుడ్‌లోకి ప్రవేశించింది.'సూపర్ 30', 'బాట్లా హౌస్', 'జెర్సీ' వంటి చిత్రాల్లో విభిన్నమైన పాత్రలు పోషించి నటిగా తన ప్రత్యేకతను చాటుకుంది. ముఖ్యంగా 'జెర్సీ'లో ఆమె నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అయితే 2022లో విడుదలైన తెలుగు చిత్రం 'సీతారామం' మృణాల్ కెరీర్‌లో కీలక మలుపుగా నిలిచింది. సీత పాత్రలో ఆమె నటన, అందం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవడంతో దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత 'హాయ్ నాన్న' చిత్రంతోనూ తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైంది.ప్రస్తుతం మృణాల్ థాకూర్ వరుస సినిమాలతో బిజీగా ఉంది. అదివి శేష్‌తో కలిసి నటిస్తున్న 'డకాయిట్', వరుణ్ ధావన్, పూజా హెగ్డేతో కలిసి చేస్తున్న 'హై జవానీ తో ఇష్క్ హోనా హై', సిద్ధాంత్ చతుర్వేదితో నటిస్తున్న 'దో దీవానే సేహర్ మే' వంటి చిత్రాలు ఆమె అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. విభిన్న కథలు, వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్న మృణాల్.. భారతీయ సినీ పరిశ్రమలో తన స్థానాన్ని మరింత బలపరుచుకుంటోంది.



## బిగ్‌బాస్‌లో రియా ఆహీర్ ఎంట్రీ

ఢిల్లీలో జరిగిన నీట్ పేపర్ లీకేజీ నిరసనల్లో పోలీసు వాహనాన్ని అడ్డుకుని ఒక్కసారిగా దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న మోడల్ రియా ఆహీర్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఆందోళనల్లో ఆమె ధైర్యంగా వ్యవహరించిన తీరు అప్పట్లో సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చకు దారితీసింది. ఇప్పుడు రియా ప్రముఖ రియాలిటీ షో 'బిగ్‌బాస్ సీజన్ 20'లో పోటీదారుగా అడుగుపెడుతున్నట్లు సమాచారం. ఈ వార్త వెలువడిన వెంటనే ఆమె అభిమానుల్లో ఆసక్తి పెరగడంతో పాటు, సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజా ఉద్యమంలో కనిపించిన రియా ఇప్పుడు వాణిజ్య రియాలిటీ షోలో పాల్గొనడంపై కొందరు నెటిజన్లు విమర్శలు చేస్తున్నారు. నిరసన సమయంలో ఆమె ప్రవర్తన కేవలం ప్రచారం కోసమేనని, పాపులారిటీ కోసం ఆ ఘటనను ఉపయోగించుకున్నారంటూ కొందరు ఆరోపిస్తున్నారు. అయితే ఈ విమర్శలను రియా ఖండించారు. ఇతరులు చెప్పే విషయాలను ఆధారాలు లేకుండా నమ్మవద్దని, బిగ్‌బాస్ వేదిక ద్వారా తన నిజమైన వ్యక్తిత్వాన్ని ప్రేక్షకులకు పరిచయం చేయాలనుకుంటున్నానని ఆమె తెలిపారు.చిన్నతనం నుంచే బిగ్‌బాస్ కార్యక్రమంపై తనకు ఆసక్తి ఉందని రియా వెల్లడించారు. తల్లి, సోదరితో కలిసి చిన్నప్పుడు ఈ షోను చూసేదాన్నని, ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వాహకులు ఎలా నిర్వహిస్తారు? ఇంతమంది పోటీదారులను ఒకే చోట ఎలా మేనేజ్ చేస్తారు? అనే ఆసక్తి తనలో ఉండేదని చెప్పారు. ఆ అనుభవాన్ని స్వయంగా తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ షోలో పాల్గొంటున్నట్లు వివరించారు.27 ఏళ్ల రియా ఆహీర్ మోడల్‌గా మాత్రమే కాకుండా వ్యాపారవేత్తగానూ గుర్తింపు పొందారు. 'రియాసత్' పేరుతో లగ్జరీ హ్యాండ్‌క్రాఫ్టెడ్ దుస్తుల బ్రాండ్‌ను ప్రారంభించారు. భారతీయ చేతివృత్తుల కళాకారులను ప్రోత్సహించేందుకు కూడా ఆమె పనిచేస్తున్నారు. సోషల్ మీడియాలో



మూడు లక్షలకు పైగా ఫాలోవర్లను కలిగి ఉన్న రియా, 'దిల్బారా' వంటి మ్యూజిక్ వీడియోల్లోనూ కనిపించారు. సల్మాన్ ఖాన్ హోస్ట్‌గా బిగ్‌బాస్ 20వ సీజన్‌కు సిద్ధమవుతున్న నేపథ్యంలో రియా ఎంట్రీ షోపై ఆసక్తిని మరింత పెంచుతోంది. నిరసనలతో వచ్చిన పాపులారిటీని బిగ్‌బాస్ వేదికపై ఆమె ఎలా ఉపయోగించుకుంటారో చూడాలి.

## దివ్యభారతి క్రేజీ లుక్స్

దక్షిణాది సినీ పరిశ్రమలో యువ కథానాయికగా దివ్యభారతి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. అందం, అభినయం, స్టైలిష్ లుక్స్‌తో సోషల్ మీడియాలోనూ ఆమెకు మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ముఖ్యంగా ఫొటోషూట్లలో ట్రెండీ దుస్తులు, విభిన్న రంగుల కలయిక, కాన్ఫిడెంట్ పోజులతో దివ్యభారతి అభిమానులను ఆకట్టుకుంటోంది. సంప్రదాయ దుస్తులతో పాటు మోడ్రన్ అవుట్‌ఫిట్స్‌లోనూ తనదైన శైలిని ప్రదర్శిస్తూ ఫ్యాషన్ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది.మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టకముందే పలు అందాల పోటీల్లో పాల్గొని గుర్తింపు పొందిన దివ్యభారతి.. ఆ తర్వాత మోడల్‌గా రాణించింది. అనంతరం సినిమాల్లోకి ప్రవేశించి తన కెరీర్‌ను ప్రారంభించింది. తమిళంలో విడుదలైన 'బ్యాచిలర్' చిత్రంతో హీరోయిన్‌గా పరిచయమైన ఆమె.. తొలి సినిమాతోనే మంచి గుర్తింపు సంపాదించింది. సహజమైన నటన, భావోద్వేగాలను తెరపై పండించే తీరు, గ్లామర్‌తో కూడిన స్క్రీన్ ప్రెజెన్స్ ఆమెకు ప్రత్యేకమైన అభిమానులను తీసుకొచ్చాయి.ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంటూ దివ్యభారతి తన కెరీర్‌ను ముందుకు తీసుకెళ్తోంది. జి.వి. ప్రకాశ్ కుమార్‌తో కలిసి నటించిన 'కింగ్‌స్టన్' చిత్రం ఆమె కెరీర్‌లో మరో ముఖ్యమైన ప్రాజెక్ట్‌గా నిలిచింది. సముద్ర నేపథ్యంలోని ఫాంటసీ, అడ్వెంచర్ అంశాలతో రూపొందిన ఈ చిత్రం ద్వారా విభిన్నమైన పాత్రను ప్రేక్షకులకు పరిచయం చేసే ప్రయత్నం చేసింది.తమిళ బ్లాక్‌బస్టర్ 'మహారాజా'లోనూ దివ్యభారతి ప్రత్యేక పాత్రలో కనిపించింది. అలాగే ఆర్. శరత్‌కుమార్‌తో కలిసి నటించిన 'చెరన్'స్ జర్నీ' వెబ్ సిరీస్ ద్వారా డిజిటల్ ప్రేక్షకులకు చేరువైంది. ఈ ప్రాజెక్ట్‌తో నటిగా తన పరిధిని మరింత విస్తరించింది.ఇక తెలుగు చిత్ర పరిశ్రమలోకి కూడా దివ్యభారతి అడుగుపెడుతోంది. 'G.O.A.T.' పేరుతో తెరకెక్కుతున్న యాక్షన్ డ్రామా ఆమెకు టాలీవుడ్‌లో కీలకమైన ప్రాజెక్ట్‌గా మారనుంది. వరుస సినిమాలు, వెబ్ సిరీస్‌లు, ఫొటోషూట్లతో బిజీగా ఉన్న దివ్యభారతి.. దక్షిణాదిలో తన క్రేజ్‌ను మరింత పెంచుకునే దిశగా అడుగులు వేస్తోంది.





## హీరో కంటే డైరెక్టర్‌కే క్రేజ్

సినిమా ప్రేక్షకుల అభిరుచుల్లో కాలానుగుణంగా గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయని నటుడు రానా దగ్గుబాటి అభిప్రాయపడ్డారు. గతంలో స్టార్ హీరోల పేరు, వారి క్రేజ్ ఆధారంగా సినిమాలను ఎంపిక చేసుకునే పరిస్థితి ఎక్కువగా ఉండేదని, ఇప్పుడు మాత్రం దర్శకుడి ప్రతిభ, ప్రత్యేకమైన మేకింగ్ స్టైల్ కూడా ప్రేక్షకుల నిర్ణయంపై ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు.ఇటీవల ఓ ఇంటర్వ్యూలో రానా మాట్లాడుతూ.. ప్రస్తుత తరం ప్రేక్షకులు సినిమా ఎంపిక విషయంలో మరింత అవగాహనతో వ్యవహరిస్తున్నారని చెప్పారు. హీరో ఎవరు అనేది మాత్రమే కాకుండా, సినిమాను తెరకెక్కిస్తున్న దర్శకుడు ఎవరు? గతంలో ఆయన ఎలాంటి చిత్రాలు రూపొందించారు? కథను తెరపై ఏ విధంగా ఆవిష్కరిస్తారు? వంటి అంశాలను కూడా ప్రేక్షకులు పరిశీలిస్తున్నారని తెలిపారు.ప్రత్యేకమైన కథన శైలి, మేకింగ్ విధానంతో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుల చిత్రాలపై ప్రేక్షకుల్లో ముందుగానే ఆసక్తి ఏర్పడుతోందని రానా అన్నారు. దర్శకుడి గత చిత్రాలపై ఉన్న నమ్మకం, కొత్త సినిమాపై అంచనాలను పెంచుతోందని వివరించారు.ఈ సందర్భంగా ఎస్.ఎస్. రాజమౌళి, నాగ్ అశ్విన్, సందీప్ రెడ్డి వంగా, ప్రశాంత్ నీల్ వంటి దర్శకుల పేర్లను రానా ప్రస్తావించారు. వీరు రూపొందించే సినిమాలకు హీరోల క్రేజ్‌తో పాటు దర్శకుల బ్రాండ్ కూడా ప్రధాన ఆకర్షణగా మారిందని చెప్పారు. కథ, స్క్రీన్‌ప్లే, యాక్షన్ ఎపిసోడ్ల రూపకల్పన, విజువల్స్, కథను చెప్పే విధానం వంటి అంశాల్లో దర్శకులు తమదైన ముద్ర వేయడం వల్ల వారి తదుపరి చిత్రాలపై కూడా ప్రేక్షకుల్లో ఆసక్తి పెరుగుతోందని పేర్కొన్నారు.ఒక దర్శకుడు కొత్త కథతో ప్రేక్షకుల ముందుకు వచ్చినప్పటికీ, ఆయన గత చిత్రాల ద్వారా ఏర్పడిన నమ్మకం కొత్త సినిమాకు ప్రారంభ అంచనాలను తీసుకొస్తోందని రానా అభిప్రాయపడ్డారు. దీంతో ప్రస్తుతం టాలీవుడ్‌తో పాటు భారతీయ సినిమా పరిధిలో 'హీరో ఫస్ట్' అనే ఆలోచనతో పాటు 'డైరెక్టర్ ఫస్ట్' అనే ట్రెండ్ కూడా క్రమంగా బలపడుతోందని ఆయన వ్యాఖ్యానించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com